వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్



VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23

visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 172 విశాఖపట్నం, 20 ఏప్రియల్ 2023 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00



విలేకరులు కావలెను
విశాఖ సమాచారమ్
తెలుగు దినపత్రికకు దిగువ తెలిపిన ప్రాంతములలో విలేకరులు కావలెను.
పాయకరావుపేట, కోటవురట్ల, నర్సీపట్నం, అడ్డురోడ్డు, తాళ్లపాలెం, ఎస్.కోట, కొత్తవలస, పెందుర్తి, ఆనందపురం, తగరపువలస, విజయనగరం, శ్రీకాకుళం రూరల్.
సంప్రదించండి : 9393949345, 7013785256


## చందనోత్సవానికి సంపూర్ణ ఏర్పాట్లు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈ నెల 23వ తేదిన జరగబోవు చందనోత్సవాల్లో సామాన్య భక్తులకు ఎటువంటి లోటుపాట్లు జరగకుండా దర్శన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున అన్నారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో చందనోత్సవ ఏర్పాట్ల పై వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చందనోత్సవం సందర్భంగా ఈ నెల 23వ తేది తెల్లవారుజామున 3 గంటల నుంచి 3.30 మధ్య ఆలయ ధర్మకర్త మరియు వారి కుటుంబ సభ్యులతో పాటు దేవాదాయశాఖ మంత్రివర్యులు స్వామివారిని దర్శించుకుంటారని అదే సమయంలో స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించడం జరుగుతుందన్నారు. అనంతరం 3.30 నుండి 4.30 గంటల మధ్య వివిఐపి దర్శనాలు, దేవస్థాన ట్రస్టు సభ్యులు స్వామి వారిని దర్శించుకుంటారన్నారు. కేటాయించే టిక్కెట్లలో దర్శన టైమింగ్స్ ను ముద్రించడం జరుగుతుందన్నారు. తెల్లవారుజామున 4.00 గంటల నుండి రాత్రి 11.00 గంటల వరకు ఉచిత దర్శనంతో పాటు రూ.300/- మరియు రూ.1000/- దర్శనం టైమింగ్స్ తో కూడిన టిక్కెట్ల పై భక్తులు దర్శనం చేసుకోవచ్చన్నారు. అదే విధంగా వివిఐపి లు స్లాట్ 1 ఉదయం 5.00 గంటల నుండి 7.00 గంటల మధ్య , స్లాట్ 2 ఉదయం 8.00 గంటల నుండి 10.00 మధ్య దర్శన ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. మీడియాను ఉదయం 5.00 నుంచి 7.00 గంటల మధ్య దర్శనం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కొండ పైన మరియు కొండ దిగువన టూ వీలర్స్ , ఫోర్ వీలర్స్ పార్కింగ్ పై చర్చించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి 20 మీటర్లకు ఒక వాటర్ పాయింట్ ఏర్పాటు చేయాలని అదే విధంగా వాటర్ బబుల్స్ ను పేపర్ గ్లాసుల ద్వారా మంచినీటిని సరఫరా చేయాలన్నారు. టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని జివియంసి అధికారులను ఆదేశించారు. కొండ పైన , దిగువ , పుష్కరిని, భైరవ కోన, బస్టాండ్ తదితర ప్రాంతాల్లో శానిటేషన్ నిర్వహించాలని అన్నారు. భక్తులు రదీగా ఉండే ప్రదేశాలలో అవసరమైన చోట మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని , నడక మార్గంలో కూడా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని వైద్యాధికారులను

(మిగతా 2లో)

## భోగాపురం విమానాశ్రయంపై బొత్స సమీక్ష



**విజయనగరం:** మే నెల 3 వ తేదీన భోగాపురం ఎయిర్పోర్ట్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారని, అందుకు అవసరమగు ఏర్పాట్లను వెంటనే చేపట్టాలని రాష్ట్ర విద్యా శాఖా మంత్రి బొత్స సత్యనారాయణ అధికారులకు ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో బుధవారం మంత్రి బొత్స పరిశ్రమలు, మౌలిక వసతుల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల వలెవన్, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు, శాసన సభ్యులు బడ్డుకొండ అప్పల నాయుడు , ఎం.పి బెల్లాన చంద్ర శేఖర్, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్.పి దీపికా పాటిల్ తో కలసి ఏర్పాట్ల పై సమీక్షించారు. ఎయిర్పోర్ట్ తో పాటు చింతపల్లి వద్ద ఫ్లోటింగ్ జెట్టి కు కూడా శంకు స్థాపన చేస్తారని తెలిపారు. శంకుస్థాపన అనంతరం బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడతారని అందుకు అనువైన వేదికను రెండు రోజుల్లో గుర్తించాలని జిల్లా పరిషత్ చైర్మన్ కు, శాసన సభ్యులకు సూచించారు. శంకు స్థాపనకు అవసరమగు శిలాఫలకం ఏర్పాటుకు, వాహనాల పార్కింగ్ కు అనువైన స్థలాన్ని గుర్తించి ఏర్పాట్లను గావించాలన్నారు. వి.ఐ.పి ల వాహనాలకు , అధికారులకు, సాధారణ ప్రజలకు బహిరంగ సమావేశానికి వేర్వేరు రూట్లు ఉండే స్థలాన్ని గుర్తించాలన్నారు. వాహనాలకు, ప్రజలకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ లో ఉండేలా చూడాలని, బందోబస్తు ఏర్పాట్లు చేయాలనీ ఎస్.పి కు సూచించారు. శంకు స్థాపన జరిగే నాటికి ఆర్ అండ్ ఆర్ లో ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని జేసి. మయూర్ అశోక్ కు సూచించారు. అందరికీ గృహాలు, అన్ని సౌకర్యాలతో ఉండేలా

(మిగతా 2లో)

## అవినాష్‌ను విచారించిన సీబీఐ



వైఎస్ వివేకా కేసులో సీబీఐ అయిదు గంటల పాటు ఎంపీ అవినాష్ రెడ్డిని విచారించింది. హైకోర్టు సూచనల మేరకు రాత పూర్వకంగా ప్రశ్నలు సంధించి సమాధానాలు రాబట్టినట్లు తెలుస్తోంది. అవినాష్ విచారణ మొత్తం ఆడియో, వీడియో రికార్డింగ్ చేయాలని హైకోర్టు ఆదేశించటంతో ఈ మేరకు వ్యవహరించినట్లు సమాచారం. అటు సీబీఐ కస్టడీ లో భాస్కర్ రెడ్డి , ఉదయ్ కుమార్ ల విచారణ నిర్వహించారు. ఈ నెల 25 వరకు అవినాష్ ను అరెస్ట్ చేయద్దని హైకోర్టు ఆదేశాలతో విచారణ ద్వారా సీబీఐ తమకు కావాల్సిన సమాచారం రాబట్టే ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది.

హైకోర్టు ఆదేశాలు అమలు చేస్తూ సీబీఐ అధికారులు ఎంపీ అవినాష్ ను అయిదు గంటల

(మిగతా 2లో)

## బృహత్కార్యాలకు సీఎం జగన్ అంకురార్పణ



**మూలపాడు/సంతబొమ్మాళి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బుధవారం శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం మూలపేట గ్రామం నుంచి జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ముందుగా ఆయన ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు ఆధ్వర్యంలో మూలపేటలో రూ.4,361.91 కోట్ల రూపాయలతో నిర్మించనున్న గ్రీన్ ఫీల్డ్ సీ పోర్టు నిర్మాణం కోసం గంగమ్మ తల్లికి పూజలు చేసి అనంతరం శంకుస్థాపన చేశారు. సంతబొమ్మాళి మండలం కస్పా నౌపడలో గ్రీన్ ఫీల్డ్ పోర్టు నిర్వాసితులకై

(మిగతా 2లో)

## జనాభాలో భారత్ నంబర్ 1

**బీజింగ్:** ప్రపంచంలోకెల్లా అత్యధిక జనాభా కలిగిన దేశంగా భారత్ అవతరించింది. ఇప్పటి వరకు ఆ స్థానంలో నంబర్.1గా ఉన్న చైనాను ఇండియా అధిగమించింది. 142.86 కోట్ల జనాభాతో ముందు వరుసలో నిలిచింది. అయితే, జనాభా విషయంలో తొలి స్థానం కోల్పోవడాన్ని డ్రాగన్ దేశం జీర్ణించుకోలేకపోతోంది. అదేమంత పెద్ద విషయం కాదంటూ.. క్వాలిటీ కాదు.. క్వాంటిటీ చూడాలంటూ తన అక్కసు వెళ్లగక్కింది.

ఐక్యరాజ్యసమితి తాజా నివేదిక ప్రకారం.. భారత్ జనాభా 142.86 కోట్లుగా నమోదైంది. చైనా జనాభా 142.57 కోట్లుగా ఉంది. అంటే భారత్ కంటే చైనా జనాభా దాదాపు 29 లక్షలు తక్కువ. చైనాను భారత్ అధిగమించడంపై చైనా తరఫున ఆ దేశ




విదేశాంగ అధికార ప్రతినిధి వాంగ్ వెన్‌బిన్‌ను స్పందన కోరగా.."జన సంఖ్యలో క్వాంటిటీ (సంఖ్య) కాదు.. క్వాలిటీ (నాణ్యత) చూడాలి. జనాభా సంఖ్య ముఖ్యమే

(మిగతా 2లో)

## రైల్వేస్టేషన్‌ను తనిఖీ చేసిన డీఆర్ఎం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** డివిజనల్ రైల్వే మేనేజర్ వాల్టెయిర్ అనుప్ సత్పతి బుధవారం వాల్టెయిర్ డివిజన్‌లోని విశాఖపట్నం-రాయగడ సెక్షన్‌ను క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. రైల్వే స్టేషన్లలో ఏర్పాటు చేసిన వివిధ సౌకర్యాలను ఆయన సమీక్షించారు. ఆ విభాగంలో జరుగుతున్న అభివృద్ధినీ వీక్షించి కార్యక్రమాలను సమీక్షించారు. తనిఖీలలో భాగంగా డిఆర్ఎం అనుప్ సత్పతి విజయనగరం స్టేషన్‌ను మరియు స్టేషన్‌లోని వివిధ సౌకర్యాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లోని రిటైరింగ్ రూమ్‌లు, సిబ్బంది లాబీ, ప్రీపెయిడ్ ఏసీ వెయిటింగ్ లాంగీ, రైల్వే కార్యాలయాలను ఆయన పరిశీలించారు.

అనంతరం గజపతినగరం మూడో లైన్ పనులు, ఇతర అభివృద్ధి పనులు జరుగుతున్న స్టేషన్‌ను పరిశీలించారు. పార్వతీపురం స్టేషన్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలను, స్టేషన్ భవనాన్ని ఆయన

(మిగతా 2లో)




## ప్రియమైన ఆత్మ బంధువులారా 5వేల సంవత్సరాలకు ఒకసారి కాలచక్రం ఎలా ఉన్నదో అలా పునరావృతమవుతుంది




కాలము యొక్క గొప్పదనాన్ని తెలుసుకునేందుకే ఉగాది లేక యుగాది పండుగను జరుపుకుంటాము. కాల ధర్మమనేది ఈ భూమిపై ఉండే అందరికీ ఒకేలాగా వర్తిస్తుంది. పగలు రాత్రి సమయం వేరు కావచ్చును ఏమో గాని కాలప్రమాణం అందరికీ ఒక్కటే. సృష్టి ఆది సమయం అనగా కాలచక్రంలో కలి యుగాంతం మరియు సత్యయుగ ఆరంభం సృష్టికి అంతమే ఆరంభమైన సృష్టియొక్క అంతమే ఆరంభమైన ఈ మహా సంధి సమయమును మనము ఉగాది అని అంటున్నాం. ఇదే నూతన యుగంలో నూతన సంవత్సరానికి ఆది సమయం. కాల చక్రంలో మొత్తం 5వేల సంవత్సరాలను కలిపి ఒక కల్పమని అంటారు. అందులో 4 యుగాలు సమభాగాలుగా ఖచ్చితంగా ఒక్కొక్క యుగానికి 1250 సంవత్సరాలు మాత్రమే ఉంటాయి. కాలచక్రంలో మొదటి భాగం సత్యయుగం (బంగారు యుగం), రెండవది త్రేతాయుగం (వెండి యుగం), మూడవది ద్వాపరయుగం (రాగి యుగం), నాల్గవది కలియుగం (ఇనుప యుగం). కలియుగ సృష్టి మహా పరివర్తన మరియు నూతన దైవీ సృష్టియొక్క ప్రారంభము కలిపి ఒక 100 సంవత్సరాలు. భగవంతుడు అవతరించిన ఈ శుభప్రదమైన సంగమ యుగమే పంచమ యుగంగా చెప్పవచ్చు. జనన మరణ రహితుడు సృష్టి ఆది మధ్యాంత జ్ఞానమును తెలిసిన వాడు. నిరాకారుడు, పరమ పిత, శివ పరమాత్ముడు. ప్రజాపిత బ్రహ్మ మానవీయ తనువులో దివ్య ప్రవేశము గావించి సృష్టి రహస్యాలను తెలియజేస్తున్నారు. జీవత్మలైన మనం ఈ కాలచక్రంలో సుఖ దు:ఖాలు, లాభ నష్టాలు, పాప పుణ్యాలు, మానావమానాలు, శీతోష్ణాలు, అనే వాటినన్నింటిని అనుభవిస్తాం. కానీ ఈశ్వరీయ జ్ఞానం ద్వారా అన్నింటినీ సమానంగా స్వీకరించే స్థిత ప్రజ్ఞత తయారవుతుంది. దీనికి గుర్తుగానే అన్నిరకాల రుచులు కలిసిన విశేషమైన చేదును స్వీకరిస్తూ ఉగాది పచ్చడిని మనం తినడంలో గల రహస్యం. శాస్త్రీయపరంగా చెప్పాలంటే శారీరక రుగ్మతలను తొలగించేందుకు ఇదొక ఔషధం వలె ఉపయోగించేందుకు మన పెద్దవాళ్లు నిర్ణయించారు. ఎవరైతే భగవంతుని జ్ఞానం తెలుసుకొని కష్ట నష్టాలను, సుఖదు:ఖాలను, మానపమానాలను, ఆదాయ వ్యయా లను, శీతోష్ణాలను సమానంగా ఒకేలాగా స్వీకరిస్తారో వారు నిత్య యోగి, నిత్య సంతుష్ట జీవితాన్ని గడపగలరు ఇదే సహజ రాజయోగ సిద్ధి.

కృతయుగం లేదా సత్యయుగంలో సంపూర్ణ నిర్వికారులు, 16 కళల సంపూర్ణులు, సూర్యవంశీయులైన శ్రీమన్నారాయణుడు, శ్రీ మహాలక్ష్మి 8 తరాలు పరిపాలిస్తారు. త్రేతాయుగంలో 14 కళా సంపూర్ణులు, సీతా రాములు 12 తరాలు పరిపాలిస్తారు. రాజారాముడైన శ్రీరాముడు, సీతాదేవి, గృహస్థ ధర్మములో ఉండేవారికి పరమ ఆదర్శనీయులు. ఆత్మల రాముడైన పతిత పావనుడు సీతారాముడు, మనోభిరాముడు, జనన మరణ రహితుడు అయిన పరమశివుడు. ఆత్మలను కళ్యాణం చేసుకునే కళ్యాణ రాముడు. త్రేతాయుగపు రాజారాముని పుట్టిన రోజు, ఆత్మారాముడైన శివ పరమాత్ముడు లోకకళ్యాణం చేసే రోజు శ్రీరామనవమి. భక్తి రహస్యాలను తెలుసుకోవడం ద్వారా మన మనస్సు పరమాత్మపై సహజంగానే కేంద్రీకరించగలం. శివపరమాత్ముడు వృద్ధ మానవుడైన ప్రజాపిత బ్రహ్మ శరీరంలో ప్రవేశించి ఆత్మల యొక్క శాశ్వత కర్మ ఫలాలను పంచయుగాల జ్ఞానమును పంచాంగ శ్రవణ రూపంలో వినిపిస్తున్నారు. జన్మలజన్మల కర్మలఫలాన్ని ఆశించేవారందరూ పరమాత్మ ప్రాప్తి 21 జన్మల వైకుంఠ ప్రాప్తిని పొందుతారు. ఈశ్వరుణ్ణి ధ్యానించి తరించండి.




కలియుగం ప్రథమ పాదంలో లేదు. అంతిమ దశలో ఉంది. బ్రహ్మ పగలు 2500 సంవత్సరాలు, బ్రహ్మ రాత్రి 2500 సంవత్సరాలు. సత్య త్రేతా యుగాలలో ఆది సనాతన దేవీ దేవతా ధర్మం అనగా లక్ష్మీ నారాయణులు, సీతారాముల రాజ్యంలో సంపూర్ణ పవిత్రత, సుఖ శాంతులతో అఖండ వైభవాలతో తులతూగుతుంది. ప్రతీ 5వేల సంవత్సరాలకు కాలచక్రంలో సృష్టి చరిత్ర, భౌగోళిక పరిస్థితులు ఎలా ఉన్నది అలా మొదలవుతుంది. జరిగినదే జరుగుతూ ఉంది. జరుగుతున్నది మళ్లీ జరగబోతుంది. ఏదీ క్రొత్తది కాదు. ఇదే సృష్టి కాలచక్రం యొక్క అద్భుతరహస్యం.

ఇట్లు
విశ్వశాంతి స్థాపనలో బ్రహ్మ కుమారీ, కుమారులు
విశాఖపట్నం
సెల్ : 8555857990, 9396523422.

## (మొదటి పేజీ తరువాయిలు)

### చందనోత్సవానికి సంపూర్ణ ఏర్పాట్లు

ఆదేశించారు. విద్యుత్తు ఎటువంటి అంతరాయం లేకుండా ఉండేలా అవసరమైన చర్యలు చేపట్టాలని విద్యుత్తు శాఖ అధికారులను ఆదేశించారు. అగ్నిమాపక శాఖ, రోడ్లు భవనాలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అన్నారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు నిర్వహించాలని పోలీసు అధికారులను కోరారు.

ఈ సమావేశంలో దేవదాయ శాఖ కమిషనర్ సత్యన్నారాయణ, పోలీసు కమిషనర్ సి.ఎం .త్రివిక్రమ వర్మ, జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాధన్, జి.వి.ఎం .సి కమిషనర్ సి.ఎం .సాయికాంత్ వర్మ, సింహాచల ఇఒ త్రినాదరావు, చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ అజాద్, డి.ఆర్.ఓ శ్రీనివాసమూర్తి, ఆర్.డి.ఓ హుసేన్ సాహెబ్, సంబంధిత శాఖల అదికారులు పాల్గొన్నారు.

### భోగాపురం విమానాశ్రయంపై బొత్స సమీక్ష

చూడాలని ఆర్.డి.ఓ సూర్య కళ కు ఆదేశించారు. అనంతరం మీడియా పాయిం ట్ వద్ద మంత్రి మీడియా తో మాట్లాడుతూ జూన్ నెల లో సాలూరు లో గిరిజన విశ్వ విద్యాలయానికి కూడా శంకుస్థాపన చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జి.ఎం.ఆర్ ప్రతినిధులు , ఆర్ అండ్ బి ఎస్.ఈ విజయ శ్రీ, పంచాయతి రాజ్ ఎస్.ఈ గుప్తా, ఈఈలు , భోగా పురం తహసిల్దార్ శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

### అవినాష్‌ను విచారించిన సీబీఐ

పాటు విచారించారు. కోర్టులో జరిగిన వాదనల్లో వివేకా హత్య కేసు డీల్ రూ 40 కోట్లుగా సీబీఐ పేర్కొంది. దస్తగిరి ఇచ్చిన వాంగ్మూలంలోనూ ఇదే అంశాన్ని ప్రస్తావించటంతో, దీని చుట్టూనే సీబీఐ నగదు ఎక్కడ నుంచి వచ్చిందనే కోణం లో ఆరా తీసినట్లు తెలుస్తోంది. సునీల్ యాదవ్ బ్యాంకు ఖాతాకు కోటి రూపాయలు బదిలీ జరిగినట్లు సీబీఐ చెబుతూ వచ్చింది. ఎక్కడ నుంచి ఈ నగదు వచ్చింది... ఎవరెవరు కలిసి ఈ మొత్తాన్ని సమకూర్చారనే సమాచారం పైన తెలుసుకొనే ప్రయత్నం జరిగినట్లుగా ప్రచారం సాగుతోంది.

హత్యలో అవినాష్ ప్రమేయం ఉందని కోర్టులో వాదించిన సీబీఐ...ఆధారాల టాంపరింగ్ జరిగినట్లు ఆరోపించారు. నిందితులతో ఉన్న సంబంధాల పైన ఆరా తీసినట్లు తెలుస్తోంది. అటు భాస్కర్ రెడ్డి , ఉదయ్ కుమార్ లను న్యాయవాదుల సమక్షంలో విచారించారు.కోర్టు ద్వారా వీరిద్దరి విచారణకు అనుమతి పొందిన సీబీఐ రేపు మరోసారి విచారించనుంది. అటు, సీబీఐ సూచించిన విధంగా విచారణకు సహకరించాలని కోర్టు అవినాష్ రెడ్డికి స్పష్టం చేసింది. ఈ నెల 25న అప్పటి వరకు జరిగిన విచారణ తీరు..వాదనలు మరోసారి పరిశీలించిన తరువాత అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటీషన్ పైన హైకోర్టు తుది తీర్పు ఇచ్చే అవకాశం కనిపిస్తోంది.

### బృహత్కార్యాలకు సీఎం జగన్ అంకురార్పణ

34.98 కోట్ల రూపాయలతో మూలపేట ఆర్ అండ్ ఆర్ కాలనీ నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించారు. అక్కడే ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెంలో రూ. 365,81 కోట్లతో గ్రీన్‌ఫీల్డ్ ఫిషింగ్ హార్బర్ నిర్మాణానికి కూడా శంకుస్థాపన చేశారు. జిల్లా రైతాంగ ప్రయోజనాల కోసం జలవనరుల శాఖ ఆధ్వర్యంలో రూ. 176.35 కోట్ల రూపాయలతో బిఆర్ఆర్ వంశధార ప్రాజెక్టు (గొట్టా బ్యారేజ్)- హిరమండలం ఎత్తిపోతల పథకం నిర్మాణపనులకు శంకుస్థాపన చేశారు. వీటితో పాటు పలాస మండలం రేగులపాడు వద్ద రూ. 852.45 కోట్లతో మహేంద్రతనయ ఆఫ్-షోర్ రిజర్వాయిర్ పనులను పునఃప్రారంభించారు. అన్ని అభివృద్ధి పనులకు సంబంధించిన పైలాన్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం, జిల్లా ఇన్చార్జి మంత్రి బొత్స సత్యనారాయణ, పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్నాథ్, జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు, రెవెన్యూమంత్రి ధర్మాన ప్రసాదరావు, పశుసంవర్ధక పాడిపరిశ్రమ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, శ్రీకాకుళం జెడ్పీ చైర్పర్సన్ పిరియా విజయ, సీనియర్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్ (నరసన్నపేట), రెడ్డి శాంతి (పాతపట్నం), గొర్లె కిరణ్ కుమార్ (ఎచ్చెర్ల), ఎమ్మెల్సీ వరదు కల్యాణి, మాజీ కేంద్ర మంత్రి కిల్లి కృపారాణి, ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ కె వెంకటరెడ్డి, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎంఎల్సీలు దువ్వాడ శ్రీనివాస్, నర్తు రామారావు, పాలవలస విక్రాంత్, పరిశ్రమలశాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి ఆర్ కరికాల వలవన్, జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఏపీ మారిటైమ్ బోర్డు ముఖ్య కార్యనిర్వహణాధికారి కె ప్రవీణ్ కుమార్, ఆర్ ఆర్ శాఖ కమిషనర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి లాఠకర్, జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, జిల్లా ఎస్పీ జి ఆర్ రాధిక, మూలపేట పోర్టు డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండి టి ఎస్ ఎన్ మూర్తి, టెక్కలి సబ్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి, ఏపీ మారిటైమ్ బోర్డు ఉప ముఖ్య కార్య నిర్వహణాధికారి బి. రవీంద్రనాథ్ రెడ్డి, ఏపీ మారిటైమ్ బోర్డు చీఫ్ ఇంజనీర్ బి. రాజగోపాలరావు, ఏపీ మారిటైమ్ బోర్డు ఎస్ఇ జి వీరరాఘవరావు, ఏపీ మారిటైమ్ బోర్డు ప్రత్యేక ఉప కలెక్టర్ ఎ.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

**ముఖ్యమంత్రికి ఘన స్వాగతం** : మూలపేట పోర్టు భూమిపూజ, ఇతర అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన కోసం జిల్లాకు విచ్చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి జిల్లా యంత్రాంగం, ప్రజా ప్రతినిదులు ఘన స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాటకర్, ఎస్పీ అర్.రాధిక, మంత్రులు ధర్మాన ప్రసాదరావు, సీదిరి అప్పలరాజు దంపతులు, శాసనసభ్యులు ధర్మాన కృష్ణ దాస్ ఘన స్వాగతం పలికారు. పిరియా సాయిరాజ్, ధర్మాన కృష్ణ చైతన్య, ధర్మాన రామనోహర్ నాయుడు, కళింగ కార్పొరేషన్ చైర్పర్సన్ అందవరపు సూరిబాబు, కళింగ కార్పొరేషన్ ఛైర్మన్ పేరాడ తిలక్, కలెక్టర్ టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్ తదితరులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. భారీ సంఖ్యలో గ్రామస్తులు భూమి పూజ ప్రాంతానికి చేరుకుని జగన్ కు జేజేలు పలికారు.

## గృహ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి:మంత్రి దాడిశెట్టి రాజా




**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళు పథకం కింద తుని నియోజకవర్గంలో చేపట్టిన గృహ నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా అధికారులను ఆదేశించారు.కాకినాడ కలెక్టరు కార్యాలయంలో రాష్ట్ర మంత్రి దాడిశెట్టి రాజా, జిల్లా కలెక్టరు డా. కృతికా శుక్లా, జాయింట్ కలెక్టరు ఎస్. ఇలక్కియ.. హౌసింగ్, రెవెన్యూ, డ్వామా, ఆర్ డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులతో కలిసి తుని నియోజకవర్గ పరిధిలో గృహ నిర్మాణాలు, ఉపాధి హామీ పథకం,జల్ జీవన్ మిషన్ తదితర పథకాల క్రింద చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు.

ఈ సందర్భంగా కోటనందూరు, తుని,తేటగుంట,తొండంగి, ఏవి నగరం లేఔట్లో అవసరమైన అప్రోచ్, ఇంటర్నల్ రోడ్లు,లెవెలింగ్, స్టోన్ ప్లాంటేషన్ పనులపై ఆయన నిశితంగా సమీక్షించి, వాటిని ముమ్మరం చేసేందుకు కార్యాచరణను,ఎదురవుతున్న చిన్న చిన్న సమస్యలను అధిగమించేందుకు పరిష్కారాలను అధికారులకు సూచనలు జారీ చేశారు. లబ్దిదారులు గృహ నిర్మాణానికి చొరవ చూపని చోట్ల అందుకు గల కారణాలను విశ్లేషించి, అవరోధాలను, సంశయాలను తొలగించాలని,అందరూ ఇళ్ల నిర్మాణాలు సత్వరం చేపట్టేలా చైతన్య పరచాలని మంత్రి రాజా అధికారులను కోరారు. పేద ప్రజలందరికీ గృహ కల్పన లక్ష్యం నెరవేర్చే దిశగా అధికారులు అంకిత భావంతో కృషి చేయాలని, ఇందుకు హౌసింగ్, రెవిన్యూ ఇతర ఇంజనీరింగ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు. ప్రస్తుత సీజన్ గృహ నిర్మాణానికి అత్యంత అనువైన సమయని, పనులు ముమ్మరంగా నిర్వహించాలని సూచించారు.జిల్లా కలెక్టరు కృతికా శుక్లా మాట్లాడుతూ సమీక్షలో మంత్రి సూచించిన అంశాలపై ఆయా శాఖలు సమన్వయంతో త్వరితగతిన చర్యలు చేపట్టి సకాలంలో లక్ష్యాలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ బి.సుధాకర్ పట్నాయక్, పెద్దాపురం ఆర్డీవో జే. సీతారామరావు, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎం.శ్రీనివాసు, డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి, డీఆర్డీఏ పీడీ కె. శ్రీరమణి, పంచాయతీరాజ్ ఎస్ఈ ఎం.శ్రీనివాసు, తుని కమిషనర్ ప్రసాద్ రాజు,తుని నియోజకవర్గ మండలాల తహశీల్దార్లు,ఎంపీడీవోలు, హౌసింగ్,ఆర్ డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ శాఖల ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దైవ దర్శన యాత్రలో సద్గురు మురపాక కాళీ స్వామి

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** దైవ దర్శనం యాత్ర లో సద్గురు మురపాక కాళీ స్వామి కుటుంబం పాల్గొని ప్రతి ఆలయ యొక్క ప్రాముఖ్యత గూర్చిదురదర్శన్ గ్రూపులోమనకు అందజేస్తున్నారు.మీ రు కూడా దేవుళ్ళు, దేవతా విగ్రహాలు ను చూచి తరించండి అని ఆన్ ఆన్లైన్ లో అందజేస్తున్నారు. చూసి తరించండి.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ సభ్యులు ఓం మాతా పితా గురు దైవమే శరణం సద్గురు అనుగ్రహంతోశని సింగనాపూర్ గాదృష్నేశ్వరం జ్యోతిర్లింగం దర్శనం అనంతరం త్రేతా యుగానికి ముందుగా వెలిసినటువంటి సముద్ర మట్టానికి 5000 అడుగులు ఎత్తులో ఉన్న సప్తశృంగి మాత అమ్మవారి శక్తి పీఠం దర్శించడం నిజంగా అమ్మవారి అనుగ్రహముఎందుకంటే నిన్న మంగళవారంమాస శివరాత్రి కావున కొన్ని లక్షల మంది భక్తులు అమ్మవారి దర్శనానికి రావడం జరుగుతుంది ప్రతినిత్యం కూడా అమ్మవారి దర్శనార్థం మహారాష్ట్ర గుజరాత్ మధ్యప్రదేశ్ నుండి కూడా లక్షల్లో వచ్చి దర్శనం చేసుకుంటారు.

అటువంటి అమ్మవారు గురించిస్కాంద పురాణంలోనూ మరియు మార్కండేయ పురాణంలో కూడా చెప్పడం జరిగింది.

అటువంటి అమ్మ దర్శనం నిన్న నాకు లభించింది.



అనంతరం నిన్న రాత్రి త్రయంబకేశ్వర క్షేత్రంలో ఉండి ఈరోజు ఉదయం త్రయంబకేశ్వరుడు దర్శనం చేసుకుని భీమశంకర్ జ్యోతిర్లింగము మరియు పండరీ దర్శనం బయలుదేరాము కావున మనలో ఎవరైనా ఈసారి షిరిడి సాయి నాధుని దర్శనానికి వెళ్లినట్లుగా అయితే షిరిడీకి 150 కిలోమీటర్ల దూరంలో ఉన్నటువంటి ఈ తల్లిని దర్శించి తరించండి అమ్మవారి అనుగ్రహంతో మంచి శుభ ఫలితాలు కలుగుతాయి.

## అహోబిల ఆసుపత్రిలో కాలేయ దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** స్థానిక అహోబిల ఆసుపత్రి లో ప్రపంచ కాలేయ దినోత్స వం సంధర్బంగా ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సంధర్బంగా కాలేయ లివర్ అండ్ గట్ సర్జన్ డా ఆదిత్య ప్రసన్న మాట్లాడుతూ" సాధారణ ప్రజలలో కాలేయ వ్యాధి గురించి అవగాహన పెంచే ఉద్దేశ్యంతో ప్రతి సంవత్సరం ఏప్రిల్ 19వ తేదీన ప్రపంచ కాలేయ మరియు కాలేయ వ్యాధుల తీవ్రత, ముందస్తుగా గుర్తించడం మరియు నివారణ గురించి ప్రజలకు అవగాహన కల్పించే కార్యకలాపాలపై దృష్టి సారిస్తుందని అన్నారు.

మానవ శరీరంలో రెండవ అతిపెద్ద మరియు అత్యంత కీలకమైన అవయవం అయినందున, కాలేయం జీవక్రియ, జీర్ణక్రియ, రోగనిరోధక శక్తి, టాక్సిన్ల వడపోత మరియు విటమిన్లు, ఖనిజాలు, గ్లూకోజ్ మొదలైన వాటి నిల్వ వంటి అనేక విధులను నిర్వహిస్తుందని, స్వీయ-స్వస్థత యొక్క ప్రత్యేక లక్షణం, ఇది 60 నుండి 70% వరకు దెబ్బతిన్న తర్వాత కూడా తిరిగి పెరగడం లేదా పునరుత్పత్తి చేయగలదని, కాలేయంలో ఏదైనా అసాధారణమైన తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారి తీయవచ్చని అన్నారు.

డా అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ" ఈ సంవత్సరం, 2023, ప్రపంచ కాలేయ దినోత్సవం థీమ్ " అప్రమత్తంగా ఉండండి, సాధారణ లివర్ చెక్-అప్ చేయండి, ఫ్యాటీ లివర్ ఎవరినైనా ప్రభావితం చేస్తుంది ." అని,ఊబకాయం (అధిక), ఇన్సులిన్ ఉత్పత్తి (మధుమేహం) మరియు అల్కహాల్ అధికంగా తీసుకోవడం వంటి ప్రమాదాలతో సంబంధం లేకుండా, కొవ్వు కాలేయం ఎవరినైనా ప్రభావితం చేయగలదు కాబట్టి, క్రమం తప్పకుండా కాలేయ పరీక్షలు పై దృష్టి సారించాలని అన్నారు ,అందరు మంచి అలవాట్లతో కాలేయం ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని కోరారు.

ఈ కార్యక్రమం లో డా వెదురుపాక సతీష్ ,డా సువర్ణ ,డా శ్రీమన్నారాయణ, డా సుష్మ పెద్ద సంఖ్య లో ప్రజలు పాల్గొన్నారు.

## కోడికత్తి, బాబాయ్ హత్య అని చెప్పి మేము ఎన్నికల్లో గెలిచాం: రఘురామకృష్ణరాజు



ఏపీ ముఖ్యమంత్రి జగన్ పై వైసీపీ రెబెల్ ఎంపీ రఘురామకృష్ణరాజు సెటైర్లు వేశారు. వంద మంది సలహాదారులను పెట్టుకున్న జగన్... రాష్ట్ర భవిష్యత్తు కోసం, అభివృద్ధి కోసం సొంతంగా ఏం సలహాలు ఇవ్వగలరని ఎద్దేవా చేశారు. ఇంకెన్ని రోజులు పోలవరం, ప్రత్యేకహోదా అంటూ కాలం గడుపుతారని ప్రశ్నించారు. వివేకా బాబాయ్ హత్య, కోడికత్తి అంటూ అబద్ధాలు చెప్పి గత ఎన్నికల్లో తమ వైసీపీ పార్టీ గెలిచిందని అన్నారు. డబ్బులు లేకపోవడం వల్లే మొన్న జగన్ బటన్ నొక్కలేదని, బాలినేనితో నొక్కించారని సీఎస్ జవహర్ రెడ్డి అన్నారని చెప్పారు.

## (మొదటి పేజీ తరువాయిలు)

### జనాభాలో భారత్ నంబర్ 1

కానీ టాలెంట్ అంతకంటే ముఖ్యం. చైనా జనాభా 140 కోట్లు. అందులో 900 మిలియన్ (90 కోట్ల మంది) శ్రామికవర్గం ఉంది. వారిలో సగటున 10.5 ఏళ్ల పాటు విద్యనభ్యసించిన వారు ఉన్నారు" అని వాంగ్ అన్నారు.

ఐక్యరాజ్యసమితి గణాంకాల ప్రకారం భారత దేశ జనాభాలో 0-14 ఏళ్ల వయసు కలిగిన వారి సంఖ్య 25 శాతం కాగా.. 10-19 ఏళ్ల వయసు కలిగిన వారి సంఖ్య 18 శాతంగా ఉంది. 10-24 ఏళ్ల వయసున్న వర్గం 26 శాతం మంది ఉన్నారు. 15-64 ఏళ్ల గ్రూప్‌లో ఉన్న వారు భారత్‌లో 68 శాతం మంది ఉన్నారు. 65 ఏళ్లకు పైబడిన వారి సంఖ్య 7 శాతంగా ఉంది. మరోవైపు ప్రపంచ అత్యధిక జనాభా జాబితాలో 34 కోట్ల మందితో అమెరికా మూడో స్థానంలో నిలిచింది.

### రైల్వేస్టేషన్‌ను తనిఖీ చేసిన డీఆర్ఎం

పరిశీలించారు. స్టేషన్‌లో జరుగుతున్న పనుల పురోగతిని ఆయన పరిశీలించారు.

సెక్షన్‌లో ఆయన విండో ట్రైలింగ్ తనిఖీలు నిర్వహించారు. డీఆర్ఎం రాయగడను క్షుణ్ణంగా పరిశీలించారు. రాయగడలో సిబ్బందితో మాట్లాడిన ఆయన స్టేషన్‌లోని పలు సౌకర్యాలను పరిశీలించారు.

తనిఖీ సందర్భంగా స్టేషన్‌లోని సిబ్బందితో సమస్యలపై ఆయన అడిగి తెలుసుకున్నారు. అలాగే రైల్వే కాలనీలను కూడా తనిఖీ కార్యక్రమం చేపట్టారు. నివాసితులతో వారి మనోవేదనలను, అవసరాలను మరియు పరిపాలన నుండి మద్దతును తెలుసు కోవడానికి వారితో విషయాలను తెలుసుకున్నారు. అనంతరం రాయగడ కంబైన్డ్ క్రూ లాబీలో భద్రతా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డిఆర్ఎం తోపాటు సీనియర్ డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్ జి.సునీల్ కుమార్, సీనియర్ డివిజనల్ ఇంజనీర్ (కోఆర్డినేషన్) పికె మోహరానా, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎకె త్రిపాత్, సీనియర్ డివిజనల్ మెకానికల్ ఇంజనీర్ ఎస్ కె. పాత్ర, సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (జనరల్) సిహెచ్ కామేశ్వర రావు, సీనియర్ డివిజనల్ సేఫ్టీ ఆఫీసర్ ప్రవీణ్ భాటి, సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (ఆపరేషన్స్) శివానంద ప్రసాద్ మరియు రైల్వే పలు శాఖల అధికారులు వారి సిబ్బంది ఈ తనిఖీలో ఉన్నారు.

### పంచాంగం

గురువారం 20-04-2023
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం వసంత రుతువు
చైత్ర మాసం

| | |
|---|---|
| తిథి | : బ. అమావాస్య ఉ. 10.00 |
| నక్షత్రం | : అశ్వని రా. 11.25 |
| వర్జ్యం | : సా. 07.29 ల 09.02 |




సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607


## కార్పొరేషన్ భవన నిర్మాణ పనులు పరిశీలించిన కమిషనర్



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** అధునాతన వసతులతో విశాల ప్రాంగణంలో చేపట్టిన కాకినాడ నగరపాలక సంస్థ నూతన భవన నిర్మాణ పనులను కార్పొరేషన్ కమిషనర్ డా.మహేష్ కుమార్ రావిరాల పరిశీలించారు.నిర్మాణ పనుల ప్రగతిని అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు.రూ. 38 కోట్ల స్మార్ట్ సిటీ నిధులతో 4అంతస్తుల్లో భవనాన్ని నిర్మిస్తున్నట్లు స్మార్టు సిటీ ఎస్ఈ వెంకట్రావు కమిషనరుకు వివరించారు.నూతన భవనానికి సంబంధించిన బిల్డింగ్ ప్లాన్ నమూనాను కమిషనర్ పరిశీలించారు. ఆయన వెంట స్మార్టు సిటీ ఎస్ఈ పి.వెంకట్రావు,కాంట్రాక్టర్, సుధాకర ఇన్ఫ్రా సంస్థ ప్రతినిధి వంగ పుల్లారెడ్డి, ఇతర అధికారులు ఉన్నారు.

## బహిరంగ వేలంపాట వాయిదా

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ 4వ జోన్ (సూర్యాభాగ్)కు సంబంధించిన మార్కెట్లో బహిరంగ వేలంపాట నిర్వహణలో గుత్తేదారులు అశక్తి చూపనందున వేలంపాటను వాయిదా వేయడమైనదని 4వ జోనల్ కమిషనర్ శివ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

1) పూర్ణ మార్కెట్ (ఎస్ వి పి మార్కెట్), 2) రామకృష్ణ మార్కెట్ (రైతు బజారు), 3) రేల్లి వీధి రోడ్ సైడ్ మార్కెట్ లకు ఇచ్చిన తేదీ నుండి 31-03-2024 వరకు ఆశీలు వసూలు చేసుకొనుటకు గాను తేదీ.19-04-2023 న ఉదయం 11.00గంటలకు 4వ జోనల్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించగా అందులో ఇద్దరు గుత్తేదారులు పాల్గొన్నారని, గుత్తేదారులు నిబంధనలకు అనుగుణంగా ఆసక్తి చూపని కారణంగా అధికారుల ఆమోదంతో బహిరంగ వేలం పాటను నిలుపుదల చేసి తదుపరి తేదీ.20-04-2023 మరియు 21-04-2023 న ఉదయం 11 గంటలకు మరలా బహిరంగ వేలంపాట నిర్వహించబడునని, కావున ఈ యొక్క వేలంపాటలో ఆసక్తి ఉన్నవారు పాల్గొనవలసిందిగా కోరడమైనదని, పూర్తి వివరాలకు కార్యాలయపు పని వేళలలో ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల లోపు పర్యవేక్షకుని సంప్రదించాలని జోనల్ కమిషనర్ తెలిపారు.

## గిరిజన ప్రాంతంలో డిజిటల్ తరగతి గదులు ఆవిష్కరణ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆరోహన్ గిరిజన ప్రాంతాలలోని ప్రజల విద్య, ఆరోగ్యం మరియు జీవనోపాధి పట్ల ప్రత్యేక శ్రద్ధతో ఆదిమవాసి నివాస ప్రాంతాలలో పలు కార్యక్రమాలను చేపడుతున్నది. తమ అభివృద్ధి పనులలో భాగంగా ఈరోజు (18/4/2023) ఆంధ్రప్రదేశ్ లోని అరకు మరియు అనంతగిరి లలో డిగిటల్ తరగతి గదులను ఆరోహన్ ఆవిష్కరించినది. శ్రీ అషుతోష్ శ్రీవాత్సవ, అసిస్టెంట్ కలెక్టర్, శ్రీ అల్లూరి సీతారామరాజు జిల్లా వారితో సహా పలువురు ప్రముఖులు హాజరైనారు. అరకు మరియు అనంతగిరి మండలల్లోని 120 గ్రామాలకు పైగా విస్తరించియున్న గిరిజన ప్రదేశాలలో ఈ ఆవిష్కరణ కార్యక్రమాలు ఏడాది పొడవునా కొనసగుతాయి. 2023 మొదటి త్రైమాసికంలో పిల్లలు మరియు మహిళలకు ప్రాథమికంగా కావలసిన విద్య, ఆరోగ్య సంరక్షణ మరియు జీవనానికి సంబంధించిన కార్యక్రమలను ఆరోహన్ చేపడుతుంది.

సుమారు 5 వేలమంది జీవితాలను ప్రభావితం చేస్తు, అనంతగిరి మండలంలో బలియగూడ, జకర్వలన మరియు మండలంలో గుండివలస ప్రాంతాలలో 3 బాల విద్యా కేంద్రాలను స్థాపించి, అభివృద్ధి చేయటం, యువతరం కంప్యూటర్ శిక్షణ కోసం 2 డిజిటల్ తరగతి గదుల స్థాపన, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు కొరకు శిక్షణ నిర్వహించటం, 16 ఆరోగ్య శిబిరాలను నిర్వహించటం, 120 మంది పిల్లలకు రెగులర్ ప్రాతిపదిక పైన పౌష్టికాహారం అందించటం, జీవనోపాధికి అవసరమైన శిక్షణ కార్యశాలలు నిర్వహించటం, ఇంకా మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వర్తించటం ఆరోహన్ సాధించిన కీలక మైలురాళ్ళలో కొన్ని మాత్రమే.

## గోదాముల నిర్మాణ పనుల్లో మరింత ప్రగతి సాధించాలి



**విజయనగరం:** పంట ఉత్పత్తులను తాత్కాలికంగా నిల్వ చేసుకొని సరైన ధర వచ్చినప్పుడు విక్రయించుకునే విధంగా రైతుల సౌకర్యార్థం స్థానిక ఆర్.బి.కే.లకు అనుసంధానంగా నిర్మిస్తున్న గోదాముల పనుల్లో వేగం పెంచాలని, నిర్ణీత కాలంలో అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి. ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా సహకార అధికారి, సెంట్రల్ బ్యాంక్ జిల్లా మేనేజర్, మార్కెటింగ్ శాఖ, వ్యవసాయ శాఖ, ఇంజినీరింగ్ విభాగాల అధికారులతో ఆమె బుధవారం తన ఛాంబర్లో సమీక్షా సమావేశం నిర్వహించారు.

రైతుల సౌకర్యార్థం నిర్మిస్తున్న గోదాములను వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. రుణాల మంజూరు, బిల్లుల ప్రక్రియ ఇతర ఆర్థిక వ్యవహారాలను సజావుగా నిర్వహించాలని సూచించారు. మూడు విడతల్లో జిల్లాకు సుమారు 245 గోదాముల మంజూరు అయ్యాయని జిల్లా సహకార అధికారి కమిటీకి వివరించారు. వాటి ప్రస్తుత దశలను మార్కెటింగ్ డి.ఈ. వెల్లడించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంచి ప్రగతి సాధించాలని కలెక్టర్ నిర్దేశించారు. గోదాముల నిర్మాణానికి సంబంధించి అన్ని ప్రక్రియలపై సంబంధిత సొసైటీలకు వివరించాలని చెప్పారు. రుణ మంజూరు, చెల్లింపు ప్రక్రియ, భవిష్యత్తులో గోదాముల నిర్వహణ తదితర అంశాలపై సంపూర్ణ అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. సరైన పర్యవేక్షణ వహించి పనులను సజావుగా నిర్వహించి ఉత్తమ ఫలితాలు సాధించాలని పేర్కొన్నారు.

సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా సహకార అధికారి రమేష్, కేంద్ర బ్యాంకు జిల్లా మేనేజర్ జగన్నాథం, హార్టికల్చర్ డి.డి. జమదగ్ని, మార్కెటింగ్ శాఖ ఏడీ శ్యామ్ కుమార్, వ్యవసాయ శాఖ ఏడీ అన్నపూర్ణ ఇతర విభాగాల అధికారులు, సొసైటీల ప్రెసిడెంట్లు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సభాపతి "తమ్మినేని" ప్రత్యేక చొరవతో సిక్కోలు రాజకీయ కురువృద్ధునకు అరుదైన గౌరవం

**ఆముదాలవలస:** దివంగత శ్రీకాకుళం ఎంపీ,కాళింగ జాతి ఆరాధ్యుడు,శ్రీకాకుళం జిల్లా అభివృద్ధి స్ఫూర్తి దాత..బొడ్డేపల్లి రాజగోపాల్ కు అరుదైన గౌరవం లభించింది.సుదీర్ఘ కాలం పాటు ఎంపీగా కొనసాగి,శ్రీకాకుళం జిల్లా అభివృద్ధిలో తనదైన మార్క్ చూపిన, రాజకీయ లెజెండ్ కు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా శత జయంతి ఉత్సవాలను నిర్వహించేందుకు చర్యలు చేపట్టింది.ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం ప్రత్యేక చొరవతో,ఈ మేరకు జి ఓ ఆర్ టి నెంబర్ 734 ను మంగళవారం విడుదల చేసింది.జిల్లా కేంద్రాన్ని శ్రీకాకుళం పట్టణంలో ఏర్పాటు చేయడంతో పాటు విద్య,వ్యవసాయం, వైద్య రంగాల అభివృద్ధిలో ఇతోధికంగా కృషి చేశారు.జిల్లా అభివృద్ధికి అతను చేసిన సేవలను, సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి స్పీకర్ తమ్మినేని సీతారాం తీసుకువెళ్లారు.యావత్ కాళింగ జాతి మనోభావాలను గుర్తించి,శత జయంతి ఉత్సవాలను జిల్లాలో ఘనంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సీఎంను,స్పీకర్ తమ్మినేని కోరారు.ఈ మేరకు పలుమార్లు,రాష్ట్ర ముఖ్యమంత్రి వద్యులతో ప్రాతినిధ్యం వహించారు .దీనికి స్పందించిన సీఎం జగన్ మోహన్ రెడ్డి శత జయంతి ఉత్సవ వేడుకలను నిర్వహించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ నేపథ్యంలో సీఎం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రేవు ముత్యాలురాజు పేరున ఉత్తర్వులు వెలువడ్డాయి.

**ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు:స్పీకర్ తమ్మినేని**

ప్రజాసేవలో ప్రజలు మనసులను గెలిచి ప్రజాక్షేత్రంలో రాజకీయ లెజెండ్ గా దివంగత నేత బొడ్డేపల్లి రాజగోపాల రావు నిలిచారని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. దివంగత ఎంపీ శత జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించేలా చొరవ చూపిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి, ఆయన ధన్యవాదములు తెలియజేశారు.ఆరు పర్యాయాలు శ్రీకాకుళం ఎంపీగా ఎన్నికైన బొడ్డేపల్లి జిల్లా అభివృద్ధిలో కీలకంగా పనిచేశారన్నారు.పార్టీ అధిష్టానం,ప్రభుత్వ పెద్దల వద్ద చక్కని సంబంధాలు కలిగి ఉంటూ శ్రీకాకుళం జిల్లాతో పాటు, ఆముదాలవలస నియోజకవర్గం ప్రగతికి కృషి చేసారన్నారు.కళింగ సామాజిక తరగతికి ఆయన ఎనలేని సేవలు అందించారని,ఆరు సార్లు ఎంపీగా పని చేసి,మంచి సేవలు అందించారని గుర్తు చేశారు.దివంగత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ సహకారంతో కాళింగ సామాజిక వర్గాన్ని వెనుకబడిన సామాజిక వర్గంలోకి (బిసి-ఏ) చేర్పించేలా దోహదపడ్డారన్నారు.ఈ చర్య వలన ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడ్డాయన్నారు.దీని కారణంగా కాలింగ సామాజిక వర్గానికి చెందిన కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకోవడంలో, సామాజిక ఉన్నతికి బాటలు వేసాయన్నారు. వ్యవసాయ,పారిశ్రామిక రంగాల అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని అన్నారు. శ్రీకాకుళానికి జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయించి కేంద్ర ప్రభుత్వం వద్ద వెనుకబడిన జిల్లాగా గుర్తించి నిధుల మంజూరుకు కృషి చేసిన వ్యక్తి రాజగోపాలరావు అని స్పీకర్ కొనియాడారు. ఆమదాలవలసలో సహకార చక్కెర కర్మాగారాన్ని ఏర్పాటు,.. నైర, రాగోలు, ఆమదాలవలసలో వ్యవసాయ పరిశోధనా కేంద్రాలను ఏర్పాటు చేయించడంలోనూ ఆయన కృషి ఎనలేనిదని పేర్కొన్నారు. దివంగత ఎంపీ బొడ్డేపల్లి రాజగోపాలరావు ను ఒక పార్టీకి చెందిన వ్యక్తిగా కాకుండా, యావత్ జిల్లా ప్రజానికం అభివృద్ధి ప్రధాన చూడాలన్నారు. జిల్లా అభివృద్ధికి,నియోజకవర్గ ప్రగతికి ఎనలేని కృషిచేసిన రాజగోపాలరావు ఆదర్శనీయుడన్నారు. జిల్లాలో అధికారికంగా బొడ్డేపల్లి శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు కాళింగ జాతి,ఐక్యతతో ముందుకు రావాలని స్పీకర్ పిలుపునిచ్చారు.

# ముఖ్యమంత్రి జగన్ పాలనపై ప్రజల్లో సంతృప్తి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని అనకాపల్లి గవరపాలెం 81 వ వార్డు కార్పొరేటర్ పీలా లక్ష్మి సౌజన్య రాంబాబు అధ్వ ర్యంలో అనకాపల్లి వైసీపీ పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రత్నాకర్ కన్వీనర్లు, గృహసారధులతో కలిసి గడపగడపకు వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరి ష్కరించారు. ఈ కార్యక్రమంలో రత్నాకర్ కి ప్రజలు పూలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జగనన్న ఇళ్ల పట్టాల పట్టాదారులతో మాట్లాడారు. పట్టాలు లభించిన లబ్దిదారులం దరికీ రాబోయే ఆరు నెలల్లో తమ ఇల్లను పూర్తిగా కట్టి అన్ని సౌకర్యాలతో అందించడం జరుగుతుందన్నారు. జగనన్న ఆసరా, చేయూత, అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన మొదలైన పథకాల లబ్ధిదారులతో కూడా మాట్లాడారు. గడపగడపకు వెళ్ళినప్పుడు ప్రజలు జగనన్న ప్రభుత్వం పై చూపుతున్న ప్రేమాభిమానాలు వెలకట్టలేనిమన్నారు. ఈ కార్యక్రమంలో జగనన్న పాలన ఎలా ఉందని ప్రజలను అడగ్గా వారు సంతృప్తిని వ్యక్తం చేస్తూ గతంలో ప్రభుత్వ పథకాలను పొం దాలంటే ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేదని ఇప్పుడు సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ వ్యవస్థ ద్వారా నేరుగా మా ఇంటికి పథకాలు వస్తున్నాయని ఎక్కడికి వెళ్లాల్సిన అవసరం రావట్లేదని ఆనందం వ్యక్తం చేశారు. మళ్లీ జగన్ ప్రభుత్వాన్ని గెలిపించుకొని ప్రజల మనిషిని గెలిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కొణతాల మురళీకృష్ణ, పీల శ్యామ్, శిల్పరశెట్టి బాబి, దాడి ఈశ్వరరావు, పీలా రాముడు, పి ఎస్ కే నాయుడు,విల్లూరి ప్రసాద్, మద్దాల భీమే ష్, సూరిశెట్టి శివాజీ, బుద్ధ జగన్, కొలతల పరదేశి నాయుడు, పథకంశెట్టి గోపి, కొలతల గోవింద్, మల్ల రామకృష్ణ, కోటిపల్లి శ్రీను, జి భాగ్యలక్ష్మి, కాండ్రేగుల సాంబశివరావు,శరణం వెం కటరావు, సూరిశెట్టి భాను, దాడి గోపి, సూరిశెట్టి నాగ అప్పారావు, ఆళ్ల రవికుమార్ వార్డు వాలంటరీ కన్వీనర్లు గృహ సారధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గౌతు లచ్చన్న వర్ధంతి వేడుకలు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** పరవాడ మండలం గొర్లివానిపాలెం , గౌతు లచ్చన్న నగర్ కూడలిలో స్వర్ణాంధ్ర మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటి వారి ఆధ్వర్యంలో సర్దార్ గౌతు లచ్చన్న 17వ వర్ధంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ విచ్చేసి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి పిఎస్ రాజు, గొర్లవానిపాలెం సర్పంచ్ గొర్లి గోపి అమ్మలు, భరిణికం సర్పంచ్ పెదిశెట్టి పూజా శేఖర్, ఎంపీటీసీ గొర్లి వరలక్ష్మి ఎరుకునాయుడు, మాజీ సర్పంచ్ గొర్లి కనకారావు, ఈ బోనింగ్ ఉప సర్పంచ్ బుగిడి రామ గోవిందా, సొసైటి అధ్యక్షులు జిఎస్ నాయుడు, రేలంగి ధనరాజు , నారాయణ , కృష్ణమూర్తి, వార్డ్ మెంబర్ పైల అప్పారావు, బుగిడి రమణ, పైల రాధాకృష్ణ, కరగాని సూరిబాబు, పైల ప్రశాంత్, పోలిరెడ్డి వెంకట్రావు, రాయవరపు సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా హాకీ అసోసియేషన్‌లో ఏక పక్ష నిర్ణయాలు



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** నక్కపల్లి హాకీ క్రీడాకారులు గత 8సంవత్సరాలనుండి హాకిలో రాణిస్తున్నారు ఇలాంటి సమయం లో జిల్లా హాకీ సెలక్షన్స్ లో అన్యాయం జరుగుతుందని యలమంచిలి లో గతములో సబ్ జూనియర్స్ ఉమేన్ మరియు గత శనివారం జరిగిన సీనియర్ హాకీ మెన్ సెలక్షన్స్ ఏకపక్షం గా నిర్ణయం తీసుకొని సెలక్ట్ చేస్తున్నారు నక్కపల్లి వారికి సెలక్ట్ అయిన లిస్టు అర్ధరాత్రి సమయంలో పంపుతున్నారని దీని వల్ల క్రీడాకారులు భవిష్యత్తు పాడయ్యే అవకాశం వుందని పాయకరావుపేట నియోజకవర్గం లో వున్న అనేక గ్రామాల క్రీడాకారులు నక్కపల్లి లో హాకి క్రీడ లో ఉచితం గా శిక్షణ పొందుతూ రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాయతలు తెస్తున్నారని ఉమ్మడి విశాఖపట్నం జిల్లా సమయంలో అందరు ఎంతో సహకారం అందిస్తూ క్రీడాకారులు అభివృద్ధి కి పాటుపడి అనకాపల్లి జిల్లా ఏర్పాటు అయిన తర్వాత యలమంచిలి మరియు నక్కపల్లి లో మాత్రమే హాకీ క్రీడాకారులు వున్నారు ఇప్పటి వరకు యలమంచిలి నుండి కూడ సీనియర్ హాకీ క్రీడాకారులు అనేక మంది నక్కపల్లి క్రీడాకారులుకు సహాయ సహకారంలు అందించరన్నారు కానీ ఆదే యలమంచిలి కి చెందిన కొందరు వ్యక్తులు వాళ్ళ స్వలాభం కోసం క్రీడాకారులు జీవితాలతో ఆటలాడుతున్నారని అసలు ఎవరు ఈ కమిటీని నియమించారు ఎవరు దీనికి జిల్లా సెక్రటరీ ఎవరి అధీనం లో సెలక్షన్స్ జరుగుతుంది అన్నది గందరగోళం గా వుంది దీనికి ఇప్పటికే వివరణ అడగ్గా ఎవరికీ వారే అన్నట్టు సాగుతుంది ఇప్పటికే సబ్ జూనియర్ ఉమేన్ అవకాశం కోల్పోయారు కావున గ్రామీణ క్రీడాకారులు భవిష్యత్తు ను దృష్టిలో ఉంచుకుని పాయకరావుపేట నియోజకవర్గం క్రీడాకారులు కు న్యాయం చేసి హాకీ ఆంధ్రప్రదేశ్ హాకీ సెక్రటరీ హర్ష వర్ధన్ ఆధ్వర్యంలో జిల్లా అసోసియేషన్ సమన్వయం లో జిల్లా కమిటీ ఏర్పాటు చేసి

అనకాపల్లిపార్లమెంట్ సభ్యురాలు ఎమ్.సత్యవతి మరియు పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావుల ను కలిసి క్రీడాకారులు కు న్యాయం చేయవలసినదిగ కోరుకుంటున్నాము అని రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ విలేకరుల కు తెలియజేసారు .....ఈ కార్యక్రమం లో వైస్ ఎంపిపి వీసం నానాజీ, హాకీ కార్యదర్శి కొల్నాటి తాతాజీ, రామచంద్ర రావు,ఎల్లేటి సత్యనారాయణ,కొల్నాటి నానాజీ,గొడుగుల బంగారురాజు,అల్లాడ కొండ బాబు,మనబల తాతారావు,ముద్దా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ గౌతు లచ్చన్న 17వ వర్ధంతి



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** సర్దార్ గౌతు లచ్చన్న గారి 17వ వర్ధంతిని పురస్కరించుకొని ఏపీ స్టేట్ యాత కార్పొరేషన్ డైరెక్టర్ ప్రముఖ న్యాయవాది అండి బోయిన లక్ష్మి వడ్లపూడి గ్రామంలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్దార్ గౌతు లచ్చన్న బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి విదేశీ వస్తు బహిష్కరణ పోరాటంలో స్వతంత్ర పోరాటాల్గొ ఎన్నో ఉద్యమాల్లో పాల్గొని జైలుకు వెళ్లి వచ్చిన వ్యక్తి అని ఆనాడు మహాత్మా గాంధీ నిర్వహిస్తున్న ఉప్పు సత్యాగ్రహం లో పాల్గొని బారువ గ్రామంలో సముద్రంలో ఉప్పును పండించి ఆ ఉప్పు నమ్మిన డబ్బులతో ఉప్పు ఉప్పు సత్యాగ్రహానికి ఎంత తోరపాటున అందించిన వ్యక్తి అంతేకాకుండా స్వతంత్ర అనంతరం మంత్రివర్గంలో ఉంటూ ఆనాడు మద్యపాన నిషేధించడం కోసం అవిశ్వాస తీర్మానాన్ని ప్రకటించి ప్రభుత్వాన్నే పడగొట్టినటువంటి వ్యక్తి బడుగు బలహీన వర్గాల కోసం దళిత వర్గాల కోసం, కృషి చేసినటువంటి వ్యక్తి దళిత సంఘాలు స్థాపించిన దళితులకు అండగా ఉన్నటువంటి వ్యక్తి, రైతుల కోసం పాదయాత్ర చేసినటువంటి గొప్ప వ్యక్తి అని అలాంటి వ్యక్తిని స్మరించుకొని నివాళులర్పించడం అదృష్టమని తెలియజేశారు కార్యక్రమంలో యాత శెట్టిబలిజ గౌడ ఈడిగ శ్రీశైల సంక్షేమ సంఘం అధ్యక్షులు అండి బోయిన అప్పారావు, కనిత కాలనీ రథాలమ్మ సంఘం వారు పోతల కృష్ణ , యాత సంఘం సభ్యులు నెల్లి సాధు రావు , దొమ్మేటి రమణారావు , ఎలమంచిలి మంగరాజు, గోవింద గౌడ్ , నడిగట్ల గురుమూర్తి , కడవల నాయుడు ,పోలవరపు రమణ బాబు, నెల్లి తులసి గ్రామ సభ్యులు బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డిపో సేల్స్ మేనేజర్‌పై కేసు నమోదు



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** మండలం చీమలపాడు పంచాయతీ కళ్యాణపు లోవ గిరిజన కార్పొరేషన్ సంబంధించిన సేల్స్ మెన్ అప్పారావు అవకతవకలకు పాల్పడ్డాడని విచారణలో తేలిందని రావికమతం తాసిల్దారు మరియు పౌర సరఫరల శాఖ డిప్యూటీ తాసిల్దారు ఈశ్వరరావు తెలిపారు.ఈ సందర్భంగా గిరిజన మహిళలు ఇచ్చినటువంటి ఫిర్యాదు మేరకు ఆ డిపోలో సోధాలు నిర్వహించామని ఈ సోదల్లో అవకతవకలు పాల్పడినట్లుగా రుజువైందన్నారు. ఉచిత బియ్యం పంపిణి విషయం లో గిరిజనులకు బియ్యం ఇవ్వకుండా చేసినందుకు అతని పై (6A) కేస్ నమోదు చేసి కొత్త డీలర్ ని నియమించేందుకు అధికారులు కు లేక పంపించామని తెలిపారు.

## ముఖ్యమంత్రిని కలిసిన అనకాపల్లి ఎంపీ సత్యవతి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** శ్రీకాకుళం జిల్లా లో మూలపేట పోర్ట్ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బుధవారం విచ్చేసిన సందర్భంగా విశాఖపట్నం విమానాశ్రయం లో అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బి.వి సత్యవతి మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆమె శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు.

## వైజాగ్ ఎయిర్ పోర్ట్ లో సీఎం జగన్ కు ఘనస్వాగతం పలికిన డిప్యూటీ సీఎం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మచిలీపట్నం, సంతబొమ్మాళి మండలంలో 4,362 కోట్ల వ్యయంతో చేపట్టనున్న మూలపేట పోర్టు పనులకు భూమి పూజ కార్యక్రమానికి విచ్చేసిన వైఎస్ జగన్మోహన్ రెడ్డిని విశాఖపట్నం ఎయిర్ పోర్ట్ లో ఘన స్వాగతం పలికిన డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు,మంత్రి అమరనాథ్.

## ముగిసిన గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమం



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** మండలం లో మేజర్ పంచాయతీ కొత్తకోట గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ పాల్గొన్నారు.ఆ సమయంలో ప్రముఖ తబలా కళాకారుడు లక్ష్మణరావు ఇంటికి కూడా వెళ్లారు. లక్ష్మణ రావు అభ్యర్థన మేరకు ధర్మశ్రీ భక్తి గీతాన్ని పాడగా లక్ష్మణ రావు పాటకి అనుగుణంగా తబలా వాయించడం పలువురిని ఆకట్టుకుంది. లక్ష్మణరావు గతంలో ఆలయం జరిగినటువంటి సన్మాన కార్యక్రమంలో కేర్ల గడ్డ లక్ష్మీప్రసాద్, హరిబాబులు చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. అదేవిధంగా తిరుపతిలో కూడా ఆయన చాలా సార్లు కలలను ప్రదర్శించారు. అదే వీధి లో ఉన్న కుమ్మరి వృత్తి చేసుకునే వాళ్ళ ఇంటికి కూడా వెళ్లి పలకరించారు.వారి యొక్క కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. నవరత్నాలు కార్యక్రమంలో వారికీ అందిన పథకాలు తెలియజేశారు. అనంతరం కుండలు చేసి అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసారు.

## విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట వేదిక అఖిలపక్ష రాజకీయ కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట వేదిక అఖిలపక్ష రాజకీయ, కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం, విజయవాడ లో రాష్ట్ర ఎయుటియుసి ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ జి. ఓబులేసు మరియు సిఐటియు రాష్ట్రనాయకులు కామ్రేడ్ వి. ఉమామహేశ్వరరావు గార్ల అధ్యక్షతన జరుగగా దీనిలో సిపిఐ పార్టీ నాయకులు కామ్రేడ్ కె.రామక్రిష్ణ గారు, సిపిఎమ్ పార్టీ నాయకులు కామ్రేడ్ వి. శ్రీనివాసరావు, వైయస్సార్ టియుసి నాయకులు గౌతం రెడ్డి, తెలుగుదేశం నాయకులు దేవినేని ఉమామహేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నరహరశెట్టి నరసింహారావు గారు, ఎఐటియుసి రాష్ట్ర నాయకులు కామ్రేడ్ ఆర్.రవీంద్రనాథ్, జె.రామక్రిష్ణ (వైజాగ్ స్టీల్), వెంకటసుబ్బయ్య, బి.వి.కొండలరావు, సిఐటియు రాష్ట్రనాయకులు నాయకులు సిహెచ్. నర్సింగరావు, టియన్ టియుసి నాయకులు రఘు రామరాజు తదితర రాజకీయ, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# గుజరాత్ ప్రభుత్వాన్ని నిలదీసిన సుప్రీంకోర్టు

## మహిళపై సామూహిక అత్యాచారం కేసు



ప్రస్తుత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2002 ఫిబ్రవరిలో గోద్రా రైలు దహనం ఘటన చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘటనలో హిందూ కరసేవకులు పలువురు మరణించారు. దీనికి ప్రతీకారంగా ఒక వర్గం పై గుజరాత్ లో దాడులు జరిగాయి. ఈ ఘటనలో బిల్కిస్ బానో అనే మహిళ పై గ్యాంగ్ రేప్ చేయడమే కాకుండా ఆమె కుటుంబ సభ్యుల్లో ఏడుగురిని పొట్టన పెట్టుకున్నారు.

ఈ ఘటనలో జైలుశిక్ష అనుభవిస్తున్న 11 మంది నిందితులను పెరోల్ పై గుజరాత్ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన సంగతి తెలిసిందే. దీంతో వారంతా జైలు నుంచి విడుదలయ్యారు. ఈ వ్యవహారంపై దేశవ్యాప్తంగా తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. పలువురు సుప్రీంకోర్టులో పిటిషన్లు కూడా దాఖలు చేశారు.

ఈ నేపథ్యంలో ఆ పిటిషన్లను విచారించిన సుప్రీంకోర్టు గుజరాత్ ప్రభుత్వం పై తీవ్ర వ్యాఖ్యలు చేసింది. బిల్కిస్ బానో పై సామూహిక అత్యాచారం చేయడంతోపాటు ఆమె కుటుంబంలోని ఏడుగురు సభ్యులను హత్య చేసిన 11 మంది దోషులను పెరోల్ పై జైలు నుంచి విడుదల చేసిన గుజరాత్ ప్రభుత్వం పై సుప్రీంకోర్టు మండిపడింది. నేడు బిల్కిస్ బానోకు జరిగింది రేపు ఇంకెవరికైనా జరగొచ్చని ఆందోళన వ్యక్తం చేసింది. కేసు తీవ్రత ఏమిటో పట్టించుకోరా? మీరు అసలు మనసుపెట్టి చూశారా? అని గుజరాత్ ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు నిలదీసింది.

2002లో గోద్రా అల్లర్ల సమయంలో గర్భిణి బిల్కిస్ బానోపై జరిగిన దారుణానికి సంబంధించిన కేసులో దోషులను ముందుగానే పెరోల్పై విడుదల చేయడానికి కారణాలను న్యాయమూర్తులు జస్టిస్ కె.ఎం.జోసెఫ్ జస్టిస్ బి.వి.నాగరత్నల ధర్మాసనం ప్రశ్నించింది. ఖైదులో ఉన్న వారిపై దయ చూపేముందు వారు చేసిన నేరం తీవ్రతను గమనంలోకి తీసుకోవాలి కదా అని ప్రశ్నించింది.

దోషుల్లో ఒకరికి 1000 రోజులు మరొకరికి 1200 రోజులు ఇంకొకరికి 1500 రోజులు చొప్పున పెరోల్ ఇచ్చారని సుప్రీంకోర్టు అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇదేమీ సాదాసీదా సెక్షన్ 302 (హత్య) కేసు కాదని గుర్తు చేసింది. ఇది సామూహిక అత్యాచారంతో ముడిపడిన హత్యల కేసని గుజరాత్ ప్రభుత్వానికి గుర్తు చేసింది. నారింజలను యాపిల్ పండ్లతో ఎలా పోల్చలేరో. ఒక్క హత్య కేసుతో సామూహిక హత్యల్ని కూడా పోల్చలేరని తీవ్ర వ్యాఖ్యలు చేసింది.

దోషులకు ఊరటను ప్రసాదించేముందు దానికి కారణాలు గుజరాత్ ప్రభుత్వం చూపించకపోతే తాము సొంతంగా ఒక ముక్తాయింపునకు వస్తామని సుప్రీంకోర్టు హెచ్చరించింది. కేసుకు సంబంధించిన అసలైన పత్రాలను సమర్పించకపోవడాన్ని ధిక్కరణగా పరిగణిస్తామని పేర్కొంది. వాటిని చూపడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు సిగ్గు పడుతోంది?' అని ధర్మాసనం.. గుజరాత్ ప్రభుత్వాన్ని నిలదీసింది.

చేసిన నేర తీవ్రతకు అనుగుణంగా దయ అనేది ఉండాలని సుప్రీంకోర్టు చురకలు అంటించింది. ఈ విషయంలో గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలను అనుసరించాల్సిందని పేర్కొంది. ఇలాంటి కేసుల్లో ఒక వ్యక్తిని విడుదల చేసేటప్పుడు అది ప్రజలపై ఎలాంటి ప్రభావాన్ని చూపిస్తుంది? వారికి ఎలాంటి సందేశాన్ని పంపిస్తాం?.. అనేది పరిగణనలోకి తీసుకోవాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ప్రతివాదులంతా తమ స్పందనలను మే ఒకటో తేదీలోగా దాఖలు చేయాలని ఆదేశిస్తూ తదుపరి విచారణను ఆ మే 2కి వాయిదా వేస్తున్నట్లు ధర్మాసనం ప్రకటించింది.

# జూన్ 12 లోగా నాడు నేడు పనులు త్వరగా పూర్తి చేయాలి



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** మన బడి నాడు నేడు కింద చేపట్టిన రెండో దశ పనులను జూన్ 12 నాటికి పూర్తిచేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కాకినాడ కలెక్టరు కార్యాలయంలో జిల్లా కలెక్టరు కృతికా శుక్లా..జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాల నిర్మాణ, మరమత్తు పనుల పురోగతిపై విద్యా, సమగ్ర శిక్ష, ఆర్‌డబ్ల్యూఎస్, ఏపీఎంఎస్ఐడీసీ, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టరు కృతికా శుక్లా మాట్లాడుతూ జిల్లాలో నాడు నేడు రెండో దశ కింద సుమారు 882 అంగన్వాడీ, ప్రభుత్వ పాఠశాలల్లోను, 14 జూనియర్ కళాశాలలోను నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందన్నారు. పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, కాంపౌండ్ వాల్, బాలికల మరుగుదొడ్లు, తాగు నీరు, విద్యుదీకరణ... ఇలా పది అంశాల్లో పనులు ప్రారంభించే విధంగా అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ పనులన్నీ రానున్న జూన్ 12 నాటికి పూర్తి చేసే విధంగా కృషి చేయాలని కలెక్టరు అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి కేఎస్‌వీఎస్ అన్నపూర్ణ, సమగ్ర శిక్ష ఈఈ నటరాజన్, గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీరాజ్, ఏపీఎంఎస్ఐడీసీ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏయూ తెలుగు విభాగాన్ని సందర్శించిన విద్యార్థిని విద్యార్థులు



విద్యావిన పర్యటనలో భాగంగా శ్రీకాకుళం ప్రభుత్వ డిగ్రీ కళాశాల(పురుషుల) విద్యార్థుల బృందం ఆంధ్ర విశ్వవిద్యాలయం తెలుగు విభాగాన్ని సందర్శించారు.తెలుగు విభాగం లో అధ్యాపకుల వివరాలతో పాటు విభాగం లో చదువుతున్న విద్యార్థులను అడిగి తాము యం ఏ తెలుగు చేయాలని పి జి ప్రవేశ పరీక్ష కు అప్లై చేశామని ఆంధ్ర విశ్వవిద్యాలయంలో చదువుకోవాలనే ఉత్సహంతో ఈ విద్యా విజ్ఞాన పర్యటన కు వచ్చామని విద్యార్థులు తెలియజేసారు.తెలుగు శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు మాట్లాడుతూ ఇటువంటి విజ్ఞాన పర్యటనల వలన విద్యార్థులకు విశ్వవిద్యాలయాల మౌలిక వసతులతో పాటు అధ్యాపకుల బోధనా విధానం,పరిశోధన ఫలితాలు తెలుసుకోవటానికి వీలు కలుగుతుందని తద్వారా వారి భవిష్యత్ ను సరైన మార్గ నిర్దేశం చేసుకోవటానికి పునాది ఏర్పడుతుందని తెలియజేసారు .ఇటువంటి మంచి విజ్ఞాన పర్యటన లు ఏర్పాటు చేసి వారి జీవితాలను సరైన మార్గంలో దిశానిర్దేశం చేయటానికి పూనుకున్న ప్రభుత్వ డిగ్రీ కాలేజ ,శ్రీకాకుళం ప్రిన్సిపాల్ గారికి అదే విధంగా ఈ వ్షిన పర్యటనకు మార్గ దర్శకత్వం వహిస్తున్న తెలుగు అధ్యాపకులు డా యన్ ఢిల్లీశ్వర్రావు ,పి ఎస్ నారాయణకు అభినందనలు తెలియజేసారు .ఈ కార్యక్రమంలో తెలుగు ఆచార్యులు డా ఏ ఈశ్వరమ్మ ,డా బూసి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు (ఏప్రిల్ 20)



సమర్థ పాలకుడు గా పేరు తెచ్చుకున్న నారా చంద్రబాబు నాయుడు చిత్తూరు జిల్లా నారా వారి పల్లిలో 1950 ఏప్రిల్ 20 న జన్మించారు. తండ్రి ఖర్జూర నాయుడు, తల్లి అమ్మనమ్మ. చంద్రబాబు సహోదరులు మొత్తం నలుగురు. అందరిలో పెద్దవాడు చంద్రబాబు. ఆయన ప్రాథమిక విద్యాభ్యాసం శేష పురం లో ప్రారంభమైంది. చంద్ర గిరి లో హై స్కూల్ విద్యా పూర్తి చేశారు. వేంకటేశ్వర విశ్వ విద్యాలయం నుంచి అర్థిక శాస్త్రం లో మాస్టర్ డిగ్రీ సంపాదించిన వీరు విద్యార్థి రాజకీయాల్లో విరివిగా పాల్గొన్నారు. 1977 లో కృష్ణా జిల్లా దివి సీమ ఉప్పెన సమయంలో యువజనులను చేర్చి తాను నాయకునిగా ఎన్నో సహాయక చర్యలు చేపట్టారు. 1978 లో మొట్ట మొదటిసారి శాసన సభ లో అడుగిడి 1980 లో తొలిసారి మంత్రి పదవిని చేపట్టారు. 1981 లో ఎన్టీఆర్ కుమార్తె భువనేశ్వరి ని వివాహం చేసుకున్నారు. అంజయ్య, భవనం, కోట్ల మంత్రి వర్గాలలో వివిధ శాఖలను సమర్థవంతంగా నిర్వహించి పేరు తెచ్చుకున్నారు. రాజకీయ సోపానం లో పావు లు కదుపు తూ తెలుగుదేశం పార్టీ నాయకత్వాన్ని చేజిక్కించుకున్నారు. 1995 సెప్టెంబర్ 1 న ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి పదవి చేపట్టి 2004 వరకు అప్రతిహతంగా 9 ఏళ్ల పాటు కొనసాగి చరిత్ర సృష్టించారు. జన్మ భూమి, నీరు %--% మీరు , దీపం, పచ్చదనం %--% పరిశుభ్రత వంటి కార్యక్రమాలతో ప్రజలకు దగ్గరయ్యారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ని ప్రోత్సహించి రాష్ట్రంలో ఎందరికో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేలా కృషి చేశారు. ఆధునిక ప్రజావసరాలను అధ్యయనం చేసి వీరు రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి సాంకేతిక విజ్ఞాన పరిజ్ఞానం తో పలు పథకాలు ప్రవేశ పెట్టారు. ఆ తరువాత పదేళ్ల పాటు ప్రతి పక్ష నేతగా ఉన్న బాబు 64 ఏళ్ల వయస్సులో 2817 కి.మి దూరం పాద యాత్ర చేసి రికార్డు సృష్టించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం విడిపోయి తెలంగాణ ఏర్పడగా 2014 లో ఆంధ్ర ప్రదేశ్ కు ముఖ్యమంత్రిగా పదవి స్వీకరించి 2019 వరకు కొనసాగారు. 2019 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఓటమి చెందగా ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్ శాసన సభలో ప్రతి పక్ష నాయకునిగా కొనసాగుతున్నారు.

డా. జె.వి.ప్రమోద్ కుమార్
పైడిమెట్ట, 9490833108.

# ఆసుపత్రుల్లో జరిగే ప్రమాదాలపై డెమో



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఆసుపత్రుల్లో జరిగే ప్రమాదాలపై అగ్నిమాపక శాఖ బుధవారం ప్రదర్శనను నిర్వహించారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఆసుపత్రులలో ప్రమాదాలను సమర్థవంతంగా ఎదుర్కోవడంపై అగ్నిమాపక అధికారి యు. సుధాకరరావు, సిబ్బంది ప్రదర్శన నిర్వహించారు. అగ్నిమాపక అధికారి సుధాకరరావు మాట్లాడుతూ ఆసుపత్రిలో ఎప్పుడైనా అగ్ని ప్రమాదం జరిగితే అప్రమత్తం కావాలన్నారు. అగ్నిప్రమాదం సంభవించిన వార్డు లేదా ప్రదేశం నుండి మిగిలిన వార్డులకు అగ్ని ప్రమాదం సంభవించకుండా విద్యుత్ నిలుపుదల చేయాలని సూచించారు. ప్రమాదం జరిగిన వార్డులో ఉండే రోగులను మెట్ల మీద నుండి సురక్షిత ప్రదేశానికి తరలించాలని, లిఫ్టును వినియోగించరాదని ఆయన పేర్కొన్నారు. అగ్నిప్రమాదం జరిగిన వెంటనే అగ్నిమాపక పరికరాలు (ఫైర్ ఎక్సిటింగ్విషర్)లు ఉపయోగించడం వలన అగ్నిప్రమాదం నివారించవచ్చు అని అన్నారు. ఇందుకు అవగాహన, అనుభవం కలిగిన సిబ్బంది అవసరమని ఆయన చెప్పారు. అగ్నిప్రమాదం సంభవించినప్పుడు పొగబారీ నుండి తప్పించుకొనుటకు చేతిరుమాలు తడిచేసి ముక్కుకు కట్టుకోవాలని ఆయన పేర్కొన్నారు. తద్వారా ప్రమాదం నుండి తప్పించుకోవచ్చని తెలిపారు. పొగ ఎక్కువుగా ఉంటే నేలపై ప్రాకుతూ తరలించడం వలన ప్రమాదం నుండి తప్పించుకోవచ్చని అన్నారు. మహిళలు వంట గ్యాస్ వాడేటప్పుడు గాలి వెలుతురు వచ్చే ప్రదేశాల్లోనే గ్యాస్ వాడాలని, 6 మాసాల కొకసారి గ్యాస్ ట్యూబ్ ని మార్చుకోవాలని, గ్యాస్ సిలిండర్ చుట్టూ ఏవిధమైన ప్రమాదకర వస్తువులు ఉంచరాదని ఆయన అన్నారు. వేసవిలో ఎండ తీవ్రత, వాతావరణంలో మార్పులు దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తద్వారా అగ్ని ప్రమాదాలు నివారించ వచ్చని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.బి.వాగ్దేవి, అగ్నిమాపక శాఖ లీడింగ్ ఫైర్ మెన్లు టి. ఉమామహేశ్వర రావు, ఏ.రమేష్, బి. ప్రసాద రావు, సిబ్బంది ఎల్. మోహన కుమార్, టి. త్రినాథ రావు, ఎ.బాబా, రాజు, డి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించడం ఎంతో మేలు అని పార్వతీపురం అగ్నిమాపక అధికారి యు. సుధాకర రావు అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఆరొవ రోజు అయిన బుధవారం స్థానిక జిల్లా ఆసుపత్రి నందు గ్యాస్ మంటలు, ఎలక్ట్రికల్ మంటలు జరిగినప్పుడు తీసుకోవాలసిన జాగ్రత్తలను గుర్చి స్థానిక అగ్ని మాపక సిబ్బంది అవగాహన కల్పించారు. ప్రమాదాలు జరగకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, గ్యాస్ సిలిండర్ ఫైర్ అయినప్పుడు ఎలా అప్రమత్తంగా ఉండాలి, భారీ అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గుర్చి ఆసుపత్రి సిబ్బంది కి అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు నివారణ పై అగ్నిమాపక అధికార సిబ్బంది డెమో నిర్వహించి, సిబ్బంది కి ప్రజలకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది ఎల్. ఎఫ్ టి. ఉమా మహేశ్వరరావు, అగ్నిమాపక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


Flu Alert **H3N2 ఇన్‌ఫ్లూయెంజా**



- కోవిడ్-19లాగా ఉంటుంది.
- ప్రస్తుతం ఇండియాలో ఎక్కువగా ఉంది.

ఇన్‌ఫ్లూయంజా-ఎ సబ్‌టైప్ H3N2

లక్షణాలు

- గొంతునొప్పి
- జ్వరం 3-5 రోజులు
- దగ్గు 3 వారాలు
- ఆయాసం (కొద్దిమందిలో)
- చలి, వాంతులు, ముక్కుకారడం, తుమ్ములు



తీసుకోవాల్సిన జాగ్రత్తలు చేయవలసినవి :

- హ్యాండ్‌వాష్
- ఫేస్‌మాస్క్
- గుంపులకు దూరంగా ఉండాలి.
- తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు చేయి అడ్డం పెట్టుకోవాలి
- ఎక్కువ నీరు తాగాలి.
- జ్వరం, ఒళ్ళు నొప్పులు ఉంటే పారాసెట్‌మాల్ ట్యాబ్లెట్లు వేసుకోవాలి.









చేయకూడనివి

- షేక్‌హ్యాండ్ ఇవ్వరాదు.
- పబ్లిక్‌లో ఉమ్మివేయరాదు.
- యాంటిబయాటిక్స్ & మెడిసిన్

డాక్టర్‌ని సంప్రదించిన తర్వాత తీసుకోవాలి.

జాగ్రత్తలు తీసుకుందాం... ఆరోగ్యంగా ఉందాం...

జనవిజ్ఞాన వేదిక (ఆం.ప్ర) - ప్రొద్దుటూరు
ఫోన్స్:9705432038, 7000164898, 8885834586

# చంద్రబాబునాయుడు 73వ జన్మదిన వేడుకలు అన్ని వార్డుల్లోను ఘనంగా నిర్వహించాలి




**గాజువాక, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్ణాంధ్రప్రదేశ్ రథసారథులు నారా చంద్రబాబునాయుడు 73వ జన్మదిన వేడుకలు అన్ని వార్డుల్లో ఘనంగా నిర్వహించాలని ,విశాఖ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక మాజీ శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు ఆదేశించారని గాజువాక నియోజకవర్గం కోఆర్డినేటర్ ప్రసాదుల శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. బుధవారం పాత గాజువాక పార్టీ కార్యాలయంలో. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ముఖ్య నాయకులు సమావేశమై ఏర్పాటుచేసి నేడు జరిగే జన్మదిన వేడుకల్లో గురించి సమీక్షించారు. అనంతరం ప్రసాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ. జగన్మోహన్ రెడ్డి నాయకత్వం లో ఉన్న వైకాపా ప్రభుత్వము ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆత్మగౌరవాన్ని దేశ ప్రజల ముందు దిగజార్చిందిని అన్నారు.. కోడి కత్తి మరియు ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలని తీర్మానించారు. వైఎస్ఆర్సిపి పార్టీ చేస్తున్న అరాచక పాలన ప్రజల గమనిస్తున్నారని త్వరలోనే తగిన గుణపాఠం చెప్పనున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు సాకేరతనకాంతు , గాజువాక నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు బలగా బాలు నాయుడు , జిల్లా పార్టీ కార్యదర్శి వియ్యపు కొండబాబు ,జిల్లా వాణిజ్య విభాగం ఉప అధ్యక్షులు నేమాని జగన్ గాజువాక నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# త్రాగు నీటి సమస్య పరిష్కారించిన జడ్పీటీసీ రాంబాబు



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** బుచ్చయ్యపేట మండలం,పి.కందిపూడి శివారు కొన నాగమయ్యపాలెం (యాదవ వీధి) లో రెండు రోజుల నుంచి జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా జడ్పీటీసీల ఫోరమ్ అధ్యక్షులు,స్థానిక జడ్పీటీసీ దొండా రాంబాబు హాజరై పర్యటించారు. పలువురు మహిళలు 'మా గ్రామంలో త్రాగునీటి సమస్యను తీర్చరు అయ్యా అంటూ జడ్పిటిసి రాంబాబుకు మొర పెట్టుకున్నారు. జడ్పిటిసి దొండా రాంబాబు వెంటనే తాగునీటికి శాశ్వత పరిష్కారం చర్యలు చేపట్టారు.ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఆదేశాలతో సంబంధిత అధికారులతో మాట్లాడి పనులు వేగవంతం చేశారు.24 గంటల్లో గా మీ త్రాగునీటి సమస్యను పరిష్కరిస్తానని జడ్పిటిసి రాంబాబు మహిళలకు, స్థానిక నాయకులకు హామీ ఇవ్వడంతో గ్రామ ప్రజలు హర్ష వ్యక్తం చేశారు. బుధవారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి హాజరైన జడ్పిటిసి రాంబాబుకు ఆ గ్రామ ప్రజలు నిరాజనాలు పట్టారు. త్రాగునీటి సమస్యను పరిష్కరించడంతో జడ్పీటీసీ రాంబాబు ను పలువురు మహిళలు స్థానిక నాయకులు ప్రత్యేకంగా అభినందించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్ పెద్దాడ అప్పలనాయుడు, సీనియర్ వైఎస్ఆర్సిపి నాయకులు ద్వారపురెడ్డి అచ్చింనాయుడు, మాజీ సర్పంచ్ తాటికొండ కనకయ్య, కోట్ని అప్పారావు, ఒమ్మి అప్పారావు తో పాటు,గృహసారదులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల మౌలిక సదుపాయాలు పై గ్రామాలలో అవగాహన



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల లో మౌలిక సదుపాయాలు కల్పించాం మా కళాశాలలో మీ పిల్లను జాయిన్ చేయండి అని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ఆకుల రాజు తెలిపారు. పార్వతీపురం పట్టణం మరియు చుట్టుప్రక్కల గ్రామాలలో పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను కళాశాల జూనియర్ లెక్చరర్లు కలిసి కళాశాలలోని సదుపాయాలు, సౌకర్యాలు, బోధన-అభ్యసన కార్యక్రమాల వివరాలు, ఉచిత పుస్తకాలు సరఫరా, అమ్మఒడి పథకం, నాడు నేడు కార్యక్రమం ద్వారా కళాశాల ఆధునికీకరణ, డిజిటల్ బోధన మొదలైన వాటి గురించి తల్లిదండ్రులకు వివరించారు. క్యూ ఆర్ కోడ్ ను కలిగి ఉన్న కరపత్రాలను పంచి పెడుతూ ఆ క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి కళాశాలలోని సదుపాయాలు సౌకర్యాలను ఫోటోల రూపంలో చూడవచ్చు అని విద్యార్థులకు తల్లిదండ్రులకు వివరించారు. ఎండను సహితం లెక్కచేయకుండా గ్రామాలలో వీధులలో పర్యటిస్తూ విద్యార్థులు, తల్లిదండ్రులతో మాట్లాడి పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్య అభ్యసించడానికి చేరమని కోరడం జరిగింది.

# ఇప్పలవలస లో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం ను సందర్శించిన డిఐఒ



**పార్వతీపురం/సీతానగరం మండలం, (విశాఖ సమాచారమ్):** ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా అందజేస్తున్న వైద్య సేవలు పై ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి(డి ఐ ఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు అన్నారు. ఈ మేరకు ఆయన ఇప్పలవలస లో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం ను సందర్శించారు. పలు అనారోగ్య సమస్యలతో అక్కడకు వచ్చిన వారితో ఆయన మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఈ విధానం ద్వారా అందించు వైద్య సేవలను వివరించి అవగాహన కల్పించారు. ముఖ్యంగా తీవ్రమైన మరియు సాధారణ ఆరోగ్య సమస్యలు, గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరీక్షలు, బాలింతలు, నవజాత శిశువులు మరియు చిన్నారులకు ఆరోగ్య పరి రక్షణ సేవలు, కౌమార దశ పిల్లలకు ఆరోగ్య పర్యవేక్షణ, గర్భ నిరోధక మరియు పునరుత్పత్తి ఆరోగ్య సేవలు, అసంక్రమిక వ్యాదులు( అధిక రక్త పోటు,మధుమేహం, క్యాన్సర్), సంక్రమిక వ్యాదులు( క్షయ,కామెర్లు మొ.వి) నివారణ చర్యలు, వృద్దులకు ఆరోగ్య పరిరక్షణ సేవలు, మానసిక ఆరోగ్య సేవలు, పోషకాహార సేవలు అదేవిధంగా క్షేత్ర స్థాయిలో ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స పొంది డిశ్చార్జి అయిన రోగులకు ఆరోగ్య పర్యవేక్షణ, కదలలేని స్థితిలో ఉన్న రోగుల గృహ సందర్శన, అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు సందర్శించి పిల్లలు, విద్యార్థుల ఆరోగ్య తనిఖీలు. ఈ వైద్య సేవలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి ఉండి వినియోగించుకోవాలని డిఐఒ జగన్మోహనరావు హితవు పలికారు.అదేవిధంగా కుటుంబ వైద్య సేవలు అందించే సిబ్బంది మొబైల్ నంబర్ లు అన్ని విలేజ్ హెల్త్ క్లినిక్ లు, సచివాలయాలు వద్ద ప్రదర్శించాలని వైద్య సిబ్బంది సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి డాక్టర్ పి. ఉషారాణి, సర్పంచ్ చింతల. లక్ష్మణ రావు, ఎమ్ పి టి సి సభ్యులు గుల్ల. సంతోషి కుమారి, గుల్ల. శంకరరావు, సూపర్ వైజర్ భవాని,జయగౌడ్, వైద్య సిబ్బంది చైతన్య, లావణ్య, చందు నాయుడు, 104 సిబ్బంది దుర్గాప్రసాద్,ప్రసాద్,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ప్రతీఒక్కరూ ఖచ్చితంగా పాటించాలి

**గాజువాక, (విశాఖ సమాచారమ్):** ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితముగా పాటించాలనే స్పూర్తిని తెలియజేయాలనే సదుద్దేశంతో స్వయముగా విశాఖ నగర పోలీసు కమిషనర్ సి.యం.త్రివిక్రమ వర్మ,సంగం శరత్ ట్రాఫిక్ సిగ్నల్ వద్ద గ్రీన్ సిగ్నెల్ పడే వరకూ వేచి ఉన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పూర్తిగా పాటించడం వలన ప్రజలు తమ ప్రాణాలతో పాటుగా ఇతరుల ప్రాణాలూ కాపాడినవారవుతారని, సి.పి సైతం తమ ఎస్కార్టు వాహనం తో నిబంధనలు పాటిస్తూ నగర ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిన ఆవశ్యకతను తెలియజేయడం పట్ల నగర ప్రజలు తమ హర్షాన్ని తెలియజేసారు.



# కమ్యూనిస్టుగా జీవించిన కృష్ణమూర్తి

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సిపిఎం సీనియర్ నాయకులు, జిల్లా పార్టీ అకౌంటెంట్ వి.కృష్ణమూర్తి (67సం?లు) కమ్యూనిస్టుగా జీవించడమే గాక తను మరణించిన తరువాత కూడా ప్రజలకు ఉపయోగపడే విధంగా కళ్లుదానంచేసి, తన దేహాన్ని ఆంధ్ర మెడికల్ కాలేజీ విద్యార్థుల పరిశోధనకై ఇవ్వడం గొప్ప మానవతావాది అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం కొనియాడారు. ఆరిలోవ ప్రాంతంలో గత 40 ఏళ్లుగా ప్రజా ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించిన వ్యక్తి కృష్ణమూర్తి అని తెలిపారు. మంగళవారం రాత్రి 8 గంటల వరకు పార్టీ జిల్లా కార్యాలయంలో పనిచేసారని ఆయన అకాలమరణం పార్టీ శ్రేణులను, స్థానిక ప్రజలను గుండెను కరిగేలాచేసిందన్నారు. ఆయన మృతికి సంతాపాన్ని ప్రకటించి కుటుంబసభ్యులకు సానుభూతిని తెలియజేసారు. ఆరిలోవ ప్రాంతంలో సాధారణ కార్యకర్తగా చేరి మురికివాడల ప్రజల సమస్యలను పరిష్కరించడంలోనూ, ఉద్యమాలు చేపట్టడంలో కీలకపాత్ర పోషించారన్నారు. డబ్బులు సంపాదించడానికి అనేక మార్గాలున్న ఈ రోజుల్లో ఆయన నిరాడంబరంగా, నిబద్ధతతో జీవించారన్నారు. క్రమశిక్షణ పాటించడంలోనూ, పార్టీ సాధారణ సభ్యుల నుండి నాయకుల వరకు అందిరితో నమ్రతగా మెలుసుకొనేవారన్నారు. పార్టీ ఇచ్చిన బాధ్యతలను తూ.చ.తప్పకుండా అమలు చేసేవారని, తను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి చివరి శ్వాస విడిచే వరకు ఆయన పనిచేసారన్నారు.

ఆరిలోవ తన ఇంటి దగ్గర నుండి కేజిహెచ్ వరకు అంతిమయాత్ర జరిగింది. ఈ అంతిమయాత్రలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.కె.ఎస్.వి.కుమార్, కె.ఎం.శ్రీనివాస్, 78వవార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు, అనకాపల్లి జిల్లా నాయకలు జి.కోటేశ్వరరావు, బాలకృష్ణ, సిఐటియు నాయకులు పి. మణి కుమార్‌మంగళం, జ్యోతీశ్వరరావు, పోలేశ్వరరావు, మహిళా నాయకులు, విదార్థి, యువజన సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగరావు, మాజీ ఎమ్మెల్సీ ఎం.వి.ఎస్.శర్మ, ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఎ.అజశర్మ, బాలల రంగం రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ కోరెడ్ల రమాప్రభ తదితరులు కృష్ణమూర్తి మృతికి సంతాప తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేసారు.

# సాయిబాబా కేసును మరోసారి విచారించండి



**ఢిల్లీ:** మావోయిస్టులతో సంబంధాలున్నాయన్న ఆరోపణలపై నమోదైన కేసులో దిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ జి.ఎన్.సాయిబాబాను నిర్దోషిగా ప్రకటిస్తూ బాంబే హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు పక్కన పెట్టింది. ఆ కేసును మరోసారి విచారించాలని బాంబే హైకోర్టును ఆదేశించింది.

దేశంపై యుద్ధం చేస్తున్నారని, మావోయిస్టులతో సంబంధాలు ఉన్నాయని 2014లో 90% వైకల్యంతో వీల్‌ఛైర్‌కు పరిమితమైన సాయిబాబాను మరో ఐదుగురిని మహారాష్ట్ర పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం ఈ కేసు విచారణను జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) చేపట్టింది. 2017లో గడ్చిరోలి సెషన్స్ కోర్టు.. సాయిబాబా సహా ఇతర నిందితులకు జీవితఖైదు విధించింది. దీనిపై వీరంతా హైకోర్టును ఆశ్రయించారు. బాంబే హైకోర్టు తన తీర్పులో.. చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం(యూఏపీఏ)లోని సెక్షన్45(1) ప్రకారం సాయిబాబా విచారణకు అవసరమైన అనుమతి తీసుకోలేదని, అందువల్ల ఆయనపై జరిగిన మొత్తం విచారణను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. అలాగే ఆయన్ను నిర్దోషిగా ప్రకటించింది.

ఈ తీర్పును జాతీయ దర్యాప్తు సంస్థ సుప్రీంకోర్టులో సవాలు చేసింది. వాదనల అనంతరం హైకోర్టు నిర్ణయాన్ని కొట్టివేస్తూ.. సుప్రీం ధర్మాసనం ఆదేశాలు ఇచ్చింది. నాలుగు నెలల్లో మెరిట్ ఆధారంగా మళ్లీ సాయిబాబా కేసును విచారించాలని ఆదేశించింది. గతంలో నిర్దోషిగా ప్రకటించిన ధర్మాసనంతో కాకుండా మరో ధర్మాసనంతో విచారణ జరిపించాలని తన ఆదేశాల్లో పేర్కొంది.



# వేసవిలో ఈ జ్యూస్ తాగితే ఒంట్లో వేడి పోయి..



మారేడు జ్యూస్ సమ్మర్ బెస్ట్ డ్రింక్ అని ఇది శరీరానికి చల్లదనంతోపాటు ఫ్రెష్‌నెస్ ఇస్తుంది. వేసవిలో ఈ పండు రసం తాగితే చాలా మంచిది. ఈ జ్యూస్ తాగితే.. ఒంట్లో వేడి పోవడంతో పాటు తక్షణశక్తి వస్తుంది. ఇది ఎండ వాతావరణానికి టానిక్‌గా పని చేస్తుంది.

జీర్ణక్రియకు మేలు చేస్తుంది..

ఆధ్యాత్మికంగానూ, ఔషధగుణాల పరంగానూ మారేడు వృక్షానికి ఎంతో ప్రత్యేకత ఉంది. మారేడు పండ్లు, కాయలు, బెరడు, ఆకులు, పువ్వులు ఇలా అన్నీ ఔషధాల్లో ఉపయోగపడేవే. వేసవి కాలంలో మనం మారేడు కాయల గురించి ప్రత్యేకకంగా చెప్పుకోవాలి. మారేడు కాయను ఇండియన్ క్విన్స్, గోల్డెన్ యాపిల్, స్టోన్ యాపిల్, వుడ్ యాపిల్ అని కూడా పిలుస్తారు. ఈ పండ్లను జామ్స్, జెల్లీలు, శీతలపానీయాలు, జ్యూస్, షర్బత్ తయారు చేసుకుంటూ ఉంటారు. వేసవికాలంలో మారేడు పండ్లు తినడం, జ్యూస్ తాగడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు.

ఈ పోషకాలు ఉంటాయి..

మారేడు పండు పోషకాల స్టోర్ హౌస్ అని చెప్పొచ్చు. దీనిలో ప్రొటీన్లు, ఫైబర్, కాల్షియం, పొటాషియం, ఐరన్ విటమిన్ ఏ, సి, బి1, బి2 వంటి పోషకాలు ఉంటాయి.

**బెస్ట్ సమ్మర్ డ్రింక్..**

మా రేడు పండ్ల రసం ఎముకల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. మారేడు పండులోని కాల్షియం ఎముకలు, దంతాలు బలంగా ఉండేలా తోడ్పడుతుంది. మారేడు పండ్ల రసం తక్షణ శక్తిని ఇస్తుంది.

**రక్తహీనత దూరం అవుతుంది..**

మారేడు పండ్ల రసంలో విటమిన్ B2 ఉంటుంది. ఇది ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి సహాయపడుతుంది. రోజూ మారేడు పండ్ల జ్యూస్ తాగితే రక్తలేమి దూరం అవుతుంది.

**జ్యూస్ ఇలా తయారు చేసుకోండి..**

పండిన మారేడు-ఒకటి, బెల్లం-రుచికి సరిపడా, దాల్చిన చెక్కపొడి-పావు టీస్పూను, జాజికాయ పొడి-పావు టీస్పూను, చల్లటి నీళ్లు-జ్యూస్‌కు సరిపడా.

ముందుగా మారేడు పండును పగులకొట్టి లోపలి గుజ్జును వేరుచేయాలి. ఈ గుజ్జును మిక్సీ జార్‌లో వేసి సరిపడా నీళ్లు పోసి బ్లెండ్ చేయండి. దీన్ని వడపోసి సరిపడా బెల్లం వేసుకోవాలి.

# లివర్ సమస్యల్ని దూరం చేసే ఫుడ్స్

మన బాడీలో లివర్ 500 కంటే ఎక్కువ పనులు చేస్తుంది. లివర్ పాడైనప్పుడు దానికదే రిపేర్ చేసుకుంటుందనిన మీకు తెలుసా. లివర్‌కి ఏ సమస్య ఉండి 40 నుంచి 50 శాతం దానిని వేరుచేసినప్పటికీ, అవి తిరిగి పూర్తిగా 100 శాతంగా పెరుగుతాయి. అలాంటి లివర్‌కి ప్రాబ్లమ్ వచ్చిందంటే అది ప్రమాదమనే చెప్పొచ్చు. మరి వాటి నుంచి మనల్ని మనం ఎలా కాపాడుకోవాలో చెబుతున్నారు డా. వివేకానంద. ఈయన లివర్ ట్రాన్స్‌ప్లాంట్ సొసైటీ ఆఫ్ ఇండియా(ఎల్‌టిఎస్ఐ), సిమ్స్ హాస్పిటల్స్, వడపళని, చెన్నైలో విధులు నిర్వహిస్తున్నారు.

**లక్షణాలు..** సాధారణంగా లివర్ డ్యామేజ్ అయితే, దానిని గుర్తించడానికి చాలా టైమ్ పడుతుంది. అందుకే దీనిని ఎప్పటికప్పుడు గమనిస్తూ మొదటిదశలోనే గుర్తించాలని చెబుతున్నారు నిపుణులు. అలాంటప్పుడు కొన్ని లక్షణాలు ఉంటాయి. అవి.

కాళ్ళ వాపు, కడుపులో నీరు చేరడం, రాత్రుళ్ళు నిద్రపట్టకపోవడం, పగటి పూట నిద్ర రావడం, అలసట, కామెర్లు.

ఇవన్నీ కూడా మొదట్లో కనిపించే లక్షణాలు. వీటిని చాలా మంది పట్టించుకోరు. ఈ సందర్భంలో లివర్ 30 నుండి 40 శాతం వరకూ పనిచేయదని చెప్పొచ్చు..

**లివర్ ప్రాబ్లమ్స్..** మన దేశంలో లివర్‌కి ప్రధానంగా 3 సమస్యలు వస్తాయి. అవి.

అల్కహాలిక్ లివర్ డిసీజ్, ఫ్యాటీ లివర్, వైరల్ హెపటైటిస్..

**గణాంకాల ప్రకారం..** వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ప్రకారం, మలేరియా, ఎయిడ్స్‌ని ప్రభావితం చేసే



వైరస్ ఏదైనా ఉందంటే అది హెపటైటిస్ వైరస్. ప్రపంచవ్యాప్తంగా సంవ్సతరానికి 15 లక్షల మంది మరణిస్తారు. ఈ మరణాలన్నీ లివర్ ప్రాబ్లమ్స్ వల్లే.

**ఆల్కహాలిక్ లివర్ డిసీజ్..** ఆల్కహాల్ ఎక్కువగా తీసుకోవడం వల్ల ఈ సమస్య వస్తుంది. మన దేశంలోనే ¯ సమస్య ఎక్కువగా ఉంటుంది. విదేశాల్లోనూ ఆల్కహాల్ తీసుకున్నా.. అది లిమిటెడ్‌గా ఉంటుంది. మన దగ్గర దీనిని ఎక్కువగా పట్టించుకోరు.

ఆల్కహాల్ లివర్‌పై ఎఫెక్ట్ చూపించినప్పుడు దీనిని పూర్తిగా నివారించాలి. అప్పుడే లివర్ కోలుకుంటుంది. దీనికోసం ట్రీట్‌మెంట్ తీసుకోవడం వల్ల ఆ సమస్యని తగ్గించుకోవచ్చు.

**ఫ్యాటీ లివర్ డిసీజ్..** మన దేశంలో ఫ్యాటీ లివర్ డిసీజ్ రావడానికి చాలా కారణాలు ఉన్నాయి. ఇవి కొవ్వు, ఆహారాలు సరిగ్గా తీసుకోకపోవడం వల్ల వస్తాయి. ఈ సమస్య వచ్చిందంటే లివర్ కోలుకోవడానికి చాలా టైమ్ పడుతుంది. కాబట్టి, ముందు నుంచి దీని విషయంలో జాగ్రత్త అవసరం.

**తీసుకోవాల్సిన ఫుడ్స్..** మనం తీసుకునే ఫుడ్స్‌లో కార్బోహైడ్రేట్స్ పుష్కలంగా ఉంటాయి. వీటన్నింటిని ప్రాసెస్ చేస్తారు. కార్బోహైడ్రేట్స్ అనేవి సాధారణ ఫుడ్స్. ఇందులో ప్రోటీన్ ఉండదు. కూరగాయల్లో కార్బోహైడ్రేట్స్ ఉన్నప్పటికీ, అందులో ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుంది. కాబట్టి, శరీరానికి చాలా మంచిది.

**నాన్‌వెజ్..** నాన్‌వెజ్‌లో కూడా చేపలు, చికెన్, తీసుకోవచ్చు. వెజిటేరియన్స్ బఠానీలు, పప్పులు తీసుకోవచ్చు. దీని వల్ల ప్రోటీన్ అందుతుంది.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు..** వీటన్నింటితో పాటు.. రోజుకి కచ్చితంగా 30 నిమిషాల పాటు ఏదైనా వర్కౌట్ చేయండి. సైక్లింగ్, స్విమ్మింగ్ చేయండి. ఇంటి పనులు చేయొచ్చు. బరువు తగ్గడం ద్వారా లివర్ ప్రాబ్లమ్స్‌ని దూరం చేసుకోవచ్చు. హెల్దీ ఫుడ్ బాడీ ఫ్యాట్‌ని తగ్గించడంలో సాయపడుతుంది. దీంతో ఫ్యాటీ లివర్ సమస్య కూడా దూరమవుతుంది. సమస్య పరిష్కారానికి కొంతమందికి మెడిసిన్ అవసరమవుతుంది.

**వైరల్ హెపటైటిస్..** ఇది వైరల్ ఇన్ఫెక్షన్. దీనిని ఎ, బి, సి, డి, ఈ అనే రకాలుగా వర్గీకరిస్తారు. ఎ, బి వైరస్‌లకి వ్యాక్సిన్ ఉంది. ఎ, ఈ వైరస్‌లు రెండూ కూడా కలుషిత నీరు, ఫుడ్స్ తీసుకోవడం వల్ల వస్తుంది. అందుకే మంచి ఆహారం తీసుకోవాలి. హెల్దీ ఫుడ్స్, కూరగాయలని బాగా కడిగి తీసుకోవాలి.

**చివరిగా..** ప్రాణాంతక వ్యాధి హెపటైటిస్ బి, హెపటైటిస్ సి వైరస్.. ఇది రక్తం, శరీర ద్రవాల ద్వారా వ్యాపిస్తుంది. లివర్ పూర్తిగా దెబ్బతినడానికి ఇవే కారణాలు. దీని కారణంగానే క్యాన్సర్స్ వస్తాయి. వీటిని తగ్గించేందుకు ముందు నుంచి అవగాహన ఏర్పరచుకోవాలి. మీ సమస్యని డాక్టర్‌కి తెలపడం వల్ల మీకు పరిష్కారం దొరుకుతుంది.

# నోటిపూతలకు సింపుల్ సొల్యూషన్



చల్లని శీతాకాలపు రోజులు క్రమంగా తగ్గుతున్నాయి మరియు వెచ్చని రోజులకు దారితీస్తున్నాయి. క్రమంగా ఈ వేసవిలో ఎండలు , ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. దీనికి తోడు ఎండాకాలం వచ్చిందంటే చాలు అనేక ఆరోగ్య సమస్యలు ఎదురు చూస్తుంటాయి. హీట్ స్ట్రోక్ నుండి డీహైడ్రేషన్ కారణంగా జీర్ణ సమస్యల వరకు, మీరు జాగ్రత్తగా ఉండకపోతే వేసవి రోజులు మీ మొత్తం ఆరోగ్యంపై భారీ ప్రభావాన్ని చూపుతాయి.

వేసవిలో వేధించే మరో సాధారణ సమస్య నోటి పుండ్లు. ఇలా జరగడానికి చాలా కారణాలు ఉన్నాయి కాబట్టి వేసవిలో మాత్రమే నోటిపూత వస్తుందని అర్థం కాదు. మీరు సంవత్సరంలో ఏ సమయంలోనైనా పొందవచ్చు. కానీ, వేసవిలో, ఈ పరిస్థితిని ఎదుర్కోవడానికి మీ దగ్గర రహస్య ఆయుధం ఉంది, అదేంటంటే కొబ్బరి నీళ్ళు. నోటిపూతలకు కొబ్బరి నీళ్లు ఎలా ఉపయోగపడతాయో ఇక్కడ చూద్దాం.

నోటి పుండ్లు: నోటి పూతలు అనేది ఒక సాధారణ సమస్య, ప్రత్యేకించి మీ రోజువారీ భోజనంలో స్పైసీ ఫుడ్స్ మరియు పోషకాలు లేకపోయినా. మీరు ఒత్తిడికి గురైనప్పుడు లేదా ఎక్కువగా పొగ త్రాగినప్పుడు కూడా ఇది జరుగుతుంది. కారణం ఏమైనప్పటికీ, నోటి పూతల బాధాకరంగా ఉంటుంది మరియు తరచుగా మాట్లాడే మరియు తినే మీ సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తుంది. కానీ ఒకటి లేదా రెండు రోజులు ఉదయాన్నే మంచినీళ్లు తాగడం వల్ల నోటి అల్సర్‌లను బాగా ఎదుర్కోవచ్చు.

**ఎఫెక్టివ్ ఆయుర్వేదిక్ రెమెడీ:**

ఆయుర్వేదం ప్రకారం శరీరంలోని అధిక వేడి నోటిపూతగా మారుతుంది. ముఖ్యంగా వేసవిలో శరీరంలో అధిక వేడి కారణంగా నోటిపూత వచ్చే అవకాశం ఉంది. కాబట్టి ఉదయాన్నే ఒక గ్లాసు కొబ్బరినీళ్లు తాగడం వల్ల నోటిపూతతో పోరాడవచ్చు. కొబ్బరి నీళ్లలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి మరియు 94 శాతం నీరు కలిగి ఉంటుంది, ఇది శరీరాన్ని చల్లబరుస్తుంది. అధిక శరీర ఉష్ణోగ్రత కారణంగా నోటిపూత వస్తే, ఉదయం మరియు మధ్యాహ్నం ఖాళీ కడుపుతో రోజుకు రెండుసార్లు మంచినీరు త్రాగాలి. ఇలా రెండు మూడు రోజులు చేయండి. ఇది మీ శరీరాన్ని చల్లబరుస్తుంది మరియు పుండును నయం చేయడంలో పరోక్షంగా సహాయపడుతుంది.

**ఎఫెక్టివ్ ఆయుర్వేదిక్ రెమెడీ:**

ప్రత్యామ్నాయంగా, నోటి పూతల నుండి ఉపశమనం పొందడానికి మీరు కొబ్బరి పాలను కూడా ఉపయోగించవచ్చు. నిజానికి ఇది నోటిపూతలకు చక్కని ఔషధం. ఇలా రోజూ మూడు నాలుగు సార్లు చేయండి. మీ నొప్పిలో గణనీయమైన తగ్గింపును మీరు గమనించవచ్చు.

**కొబ్బరి నీళ్లు ఎందుకు?**

నోటి పుండ్లు సాధారణంగా పోషకాహార లోపాల ఫలితంగా ఉంటాయి. డీహైడ్రేషన్ మీకు ఈ పరిస్థితిని ఇస్తుంది. కొబ్బరి నీళ్లలో అవసరమైన ఖనిజాలు మరియు విటమిన్లు ఉంటాయి, ఇవి శరీరం యొక్క వైద్యం ప్రక్రియను వేగవంతం చేయడానికి అవసరం. ఇది వేసవి నెలల్లో సులభంగా లభించే పోషకమైన హైడ్రేటింగ్ డ్రింక్. మెగ్నీషియం నుండి పొటాషియం, ప్రోటీన్ మరియు ఫైబర్ వరకు, కొబ్బరి నీళ్లలో అన్నీ ఉన్నాయి. ఇది యాంటీఆక్సిడెంట్ల మూలం.

ఇది మీ రోగనిరోధక శక్తిని పెంచుతుంది మరియు అనేక వ్యాధుల నుండి మిమ్మల్ని సురక్షితంగా ఉంచుతుంది. దీని శీతలీకరణ ప్రభావాలు బాగా తెలుసు మరియు వేసవిలో మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. మీ శరీరానికి అవసరమైన పోషకాలను అందించడం ద్వారా నోటి పూతల నొప్పిని ఎదుర్కోవడంలో మరియు మీ శరీరాన్ని చల్లగా ఉంచడంలో సహాయపడుతుంది.

పటిక మీరు నోటి అల్సర్లను వదిలించుకోవాలనుకుంటే, పటిక మీకు దివ్యౌషధంలా పనిచేస్తుంది. ఒక చిన్న పటిక ముక్క తీసుకుని పెదవి లోపల పొక్కులు ఉన్న ప్రదేశంలో రోజుకు రెండుసార్లు రాయండి. అయితే, ఈ సమయంలో మీరు పటికను అప్లై చేసేటప్పుడు, మీరు కొంత సమయం వరకు బర్నింగ్ అనుభూతిని కలిగి ఉండవచ్చని గుర్తుంచుకోవాలి.

ఉప్పు నీరు నోటి పుండ్లను నయం చేయడంలో ఉప్పునీరు అత్యంత ప్రభావవంతమైనదిగా పరిగణించబడుతుంది. దీని కోసం, కొన్ని గోరువెచ్చని నీటిలో ఒక చెంచా ఉప్పు కలపండి, ఇప్పుడు ఈ నీటితో రోజుకు 8 నుండి 10 సార్లు శుభ్రం చేసుకోండి. ఇది మీ నోటి పుండును నయం చేస్తుంది.

జామ ఆకు నోటి పూతలకి కూడా జామ ఆకు మంచి చికిత్సగా పరిగణించబడుతుంది. ఒక కొత్త సున్నితమైన జామ ఆకును తీసుకుని అందులో కాస్త కేటుగా వేసి నోట్లో పెట్టుకుని కాసేపు నమలండి. దాని నుండి వచ్చే రసం మీ నోటి పుండును నయం చేస్తుంది.

పసుపు నీటిలో కొంచెం పసుపు వేసి మరిగించండి. ఇప్పుడు ప్రతిరోజూ ఉదయం మరియు సాయంత్రం ఈ నీటితో పుక్కిలించండి, ఇది మీ నోటి అల్సర్‌లను త్వరగా నయం చేస్తుంది. పసుపు చాలా ప్రభావవంతమైన హెర్బ్ అని మీకు తెలియజేద్దాం. దీని చికిత్స అనేక వ్యాధులకు సహాయపడుతుంది.

చక్కెర మిఠాయి మరియు కర్పూరం 8 గ్రాముల పంచదార మిఠాయితో 1 గ్రాము కర్పూరాన్ని గ్రైండ్ చేసి పొడిని తయారు చేయండి. ఈ మిశ్రమం చర్మంలో చికాకు మరియు మంట సమస్యను తొలగిస్తుంది. చక్కెర మిఠాయి ఒక రకమైన సహజమైన మౌత్ ఫ్రెషనర్ అయితే కర్పూరం అటువంటి పదార్థాలలో ఒకటి, ఇది రూట్ నుండి నోటి అల్సర్‌లను తొలగించడంలో చాలా సహాయపడుతుంది.

కొబ్బరి నూనె మరియు నెయ్యి కొబ్బరి నూనెలో ఎన్నో అద్భుత గుణాలు ఉన్నాయి. రోజుకు చాలా సార్లు, కొద్దిగా కొబ్బరి నూనెను నోటిలో వేసుకుని, నోటిని మొత్తం పుక్కిలించండి, కొద్ది నిముషాల తర్వాత ఉమ్మివేయండి. ఇది మీ అల్సర్ల వాపును తగ్గిస్తుంది అలాగే నొప్పి నుండి ఉపశమనం ఇస్తుంది. ఇది కాకుండా, దేశీ నెయ్యి కూడా ఇందులో చాలా ప్రభావవంతంగా ఉంటుందని రుజువు చేస్తుంది. నోటి పూతల మీద కొన్ని చుక్కల దేశీ నెయ్యి రాసి, కాసేపు అలాగే ఉంచిన తర్వాత ఉమ్మివేయండి.

# బ్లడ్‌లో షుగర్‌ను కంట్రోల్ చేసే హెల్తీ ఫుడ్స్



దీర్ఘకాలంలో ఆరోగ్య సమస్యలను నివారించడానికి అన్ని వయసుల వ్యక్తులకు సాధారణ రక్తంలో చక్కెర స్థాయిని నిర్వహించడం చాలా అవసరం. మానవులలో వివిధ రకాల మధుమేహం ఉన్నప్పటికీ, వాటిలో దేనినైనా నిర్వహించడానికి సాధారణ లక్ష్యం ఇన్సులిన్ సెన్సిటివిటీని కలిగి ఉంటుంది.

రక్తంలో తక్కువ చక్కెర ఉన్న వ్యక్తులు చెమట, మైకము మరియు ఆందోళన వంటి లక్షణాలను కలిగి ఉండగా, రక్తంలో అధిక చక్కెర స్థాయిలు ఉన్న వ్యక్తులు తరచుగా మూత్రవిసర్జన, ఎక్కువ దాహం మరియు అలసటను అనుభవించవచ్చు. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి సిఫార్సు చేయబడిన ఆహార పదార్థాల జాబితా ఇక్కడ ఉంది.

బ్రోకలీ షుగర్‌ను నియంత్రించడంలో మొదటి స్థానంలో ఉన్న ఆహార పదార్థం, ప్రత్యేకంగా టైప్ 2 మధుమేహం, బ్రోకలీ. దేశంలోని అనేక ప్రాంతాల్లో ఇది సులభంగా లభ్యమవుతుంది, కాబట్టి మధుమేహం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉన్నవారు లేదా దానితో బాధపడుతున్న వ్యక్తులు సల్ఫోరాఫేన్ అధికంగా ఉండే బ్రోకలీని రోజూ తీసుకోవచ్చు.

గుడ్లు శరీరంలో రక్తంలో చక్కెర సాధారణ స్థాయిని నిర్వహించడం చాలా ముఖ్యం ఎందుకంటే అధిక మొత్తంలో గ్లూకోజ్ హృదయ సంబంధ సమస్యలకు దారితీస్తుంది. గుడ్లలో ఉండే సాంద్రీకృత ప్రోటీన్ కారణంగా గుడ్లు చాలా పోషకమైనవి అని పిలుస్తారు. అవి ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తాయి కాబట్టి మధుమేహాన్ని నియంత్రించడానికి ఉత్తమమైన ఆహార పదార్థాలలో ఒకటి. రక్తంలో చక్కెర స్థాయిలను సరిగ్గా నిర్వహించాలనుకునే వ్యక్తులు రోజుకు ఒక గుడ్డు తీసుకోవడం చాలా మంచిది.

సీఫుడ్ ప్రొటీన్ యొక్క మరొక గొప్ప మూలం సీఫుడ్, ఇందులో చేపలు మరియు షెల్ఫిష్ ఉన్నాయి. భోజనం తర్వాత రక్తంలో చక్కెర పెరగడాన్ని నియంత్రించడంలో సహాయపడే సీఫుడ్ వంటకాలను తినమని సిఫార్సు చేయబడింది. సీఫుడ్ తినే వ్యక్తులు యాదృచ్ఛిక రక్త చక్కెర పరీక్షలో సాధారణ స్థాయిలను కలిగి ఉన్నట్లు తరచుగా గమనించవచ్చు.

గుమ్మడికాయ రక్తంలో చక్కెరను నియంత్రించడానికి మెక్సికో మరియు ఇరాన్ వంటి దేశాలలో గుమ్మడికాయ సారం మరియు పొడిని ఉపయోగిస్తున్నారని మీకు తెలుసా? గుమ్మడికాయను కాల్చిన లేదా ఆవిరి రూపంలో తిన్న తర్వాత రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించవచ్చా అనే దానిపై స్పష్టత లేనప్పటికీ.

క్యారెట్లు ఉపవాసం లేదా యాదృచ్ఛిక చక్కెర పరీక్షలో రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడే మరొక ఆహార పదార్థం క్యారెట్. ఈ కూరగాయ మధుమేహాన్ని నియంత్రించడానికి సరైనది, ఎందుకంటే ఇందులో బీటా-కెరోటిన్ సహజంగా రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది. షుగర్‌ని తక్షణమే ఎలా తగ్గించుకోవాలో అని చింతించే వ్యక్తులు క్యారెట్‌లను క్రమం తప్పకుండా తీసుకోవాలి, తద్వారా ఇది క్రమంగా జరుగుతుంది.

బీన్స్ ఫైబర్, మెగ్నీషియం మరియు ప్రొటీన్‌లు పుష్కలంగా ఉంటాయి, బీన్స్ తరచుగా మూత్రవిసర్జన, పెరిగిన దాహం, అలసట, వికారం మొదలైన అధిక రక్తంలో చక్కెర లక్షణాలను కలిగి ఉన్న వ్యక్తులకు గొప్పగా ఉపయోగపడుతుంది. భోజనం తర్వాత రక్తంలో చక్కెర స్థాయిలను తక్కువగా చూపే అనేక అధ్యయనాలు ఉన్నాయి, అనగా. రోజూ బీన్స్ తినే వ్యక్తులలో భోజనం తీసుకోవడం.

బార్లీ ఒక వ్యక్తిలో రక్తంలో చక్కెరను తగ్గించడానికి ఉత్తమంగా పనిచేసే అధిక ఫైబర్ కంటెంట్‌కు బార్లీ ప్రసిద్ధి చెందింది. ఈ కారణంగానే ఆరోగ్యకరమైన ఆహారంతో రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించాలనుకునే వారికి బార్లీ ఆహార జాబితాలో ఉంది.

గింజలు మానవులలో వివిధ రకాల మధుమేహం ఉంది, కాబట్టి రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడానికి సరైన ఆహార పదార్థాలను తినడం చాలా ముఖ్యం. వారి డయాబెటిక్ ప్రొఫైల్ పరీక్షలో స్థిరంగా అధిక రక్తంలో చక్కెర స్థాయిలను కలిగి ఉన్న వ్యక్తులు వారి మధుమేహాన్ని క్రమబద్ధీకరించడానికి వేరుశెనగ, బాదం, వాల్‌నట్‌లు మొదలైన గింజలను తీసుకోవాలి.

బెండకాయ చాలా మంది ప్రజలు ఓక్రాను ఒక కూరగాయగా తప్పుగా అర్థం చేసుకుంటారు. రక్తంలో చక్కెరను తగ్గించడంలో సహాయపడే పాలీశాకరైడ్లు మరియు ఫ్లేవనాయిడ్ యాంటీఆక్సిడెంట్లు ఇందులో పుష్కలంగా ఉంటాయి. పెరిగిన దాహం మరియు మూత్రవిసర్జన, అలసట, చేతులు మరియు కాళ్ళలో జలదరింపు వంటి లక్షణాలు, ఓక్రా (భారతదేశంలో లేడీఫింగర్ అని కూడా పిలుస్తారు) తినడం ద్వారా తగ్గించవచ్చు.

అవిసె గింజలు రక్తంలో చక్కెరను నియంత్రించడానికి ఆరోగ్యకరమైన కొవ్వులు మరియు ఫైబర్ అవసరం. అవి ఫ్లాక్స్ సీడ్స్ అనే ఆహార పదార్థంలో కనిపిస్తాయి. అవిసె గింజలను తినే వ్యక్తులలో HbA1c అనే ఒక రకమైన మధుమేహ రక్త పరీక్షలో గణనీయమైన తగ్గింపును చూపించిన అధ్యయనాలు ఉన్నాయి.

చియా విత్తనాలు ఈ రోజుల్లో చాలా ప్రజాదరణ పొందాయి ఎందుకంటే వాటిలో అధిక మొత్తంలో ఫైబర్ ఉంది. అందువల్ల, దీర్ఘకాలంలో రక్తంలో చక్కెర స్థాయి ఏ స్థాయిలో ప్రమాదకరం అని ఆలోచిస్తున్న వ్యక్తులు ప్రతిరోజూ చియా గింజలను నీరు లేదా పాలతో తీసుకోవాలి.

పప్పు శతాబ్దాలుగా కాయధాన్యాలు వినియోగించబడుతున్నాయి ఎందుకంటే అవి తగినంత నీటిలో కరిగే ఫైబర్ మరియు జీర్ణక్రియను మందగించే నిరోధక పిండిని అందిస్తాయి. ఇది భోజనం తర్వాత రక్తంలో చక్కెర యొక్క మెరుగైన ప్రతిస్పందనకు దారితీస్తుంది. ఫలితంగా, పప్పు రోజువారీ వినియోగంతో రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడం సాధ్యమవుతుంది.

కిమ్చి అనేది క్యాబేజీ ఆధారిత పులియబెట్టిన ఆహార పదార్థం, ఇది రుచికరమైనది కాదు, చాలా ఆరోగ్యకరమైనది కూడా. రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడే ప్రోబయోటిక్స్, మినరల్స్ మరియు యాంటీఆక్సిడెంట్ల ఉనికి దీనికి ప్రధాన కారణం. వారి ఇన్సులిన్‌ను తనిఖీ చేయడానికి క్రమం తప్పకుండా మధుమేహ పరీక్షలను సూచించే వ్యక్తులు వారి ఆహారంలో కిమ్చిని చేర్చుకోవాలి.

కాలే ఈ లీఫీ వెజిటేబుల్‌లో ఫైబర్ మరియు ఫ్లేవనాయిడ్ యాంటీ ఆక్సిడెంట్లు అధిక మొత్తంలో ఉన్నందున దీనిని "సూపర్ ఫుడ్" అని పిలుస్తారు. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి ఆదర్శవంతమైనది, కాలే ఇన్సులిన్ సెన్సిటివిటీకి అద్భుతాలు చేయగలదు.

అవకాడో ప్రపంచంలోని అత్యంత రుచికరమైన రాతి పండ్లలో ఒకటైన అవకాడోస్, అధిక రక్తంలో చక్కెర స్థాయిలు ఉన్నవారికి బాగా సిఫార్సు చేయబడింది. ఈ పండులో ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్, విటమిన్లు మరియు ఖనిజాలు ఉన్నాయి, ఇవి రక్తంలో చక్కెర పెరగడం వల్ల కలిగే మెటబాలిక్ సిండ్రోమ్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి.

రక్తంలో చక్కెర సాధారణ స్థాయిని నిర్వహించడం కష్టం కాదు. పోషకాహారంతో కూడిన ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవడం మరియు చురుకైన జీవనశైలిని కలిగి ఉండటం కీలకం.

## ఘనంగా వినాయక వెంకటేశ్వర సాయినాథ ఆలయ 23 వార్షికోత్సవం



గాజువాక, (విశాఖ సమాచారమ్): మిందిలోని గుడివాడ అప్పన్న కళ్యాణ మండప ప్రాంగణంలో స్వర్గీయ గుడివాడ గురునాథరావు నిర్మించిన శ్రీశ్రీశ్రీ వినాయక వెంకటేశ్వర సాయినాథ ఆలయ 23వ వార్షికోత్సవ%శీ% బుధవారం వైభవంగా జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఈ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలోని ప్రసన్న వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు మంత్రి అమర్నాథ్ కు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ వార్షికోత్సవ వేడుకలలో గుడివాడ కుటుంబీకులు పాల్గొన్నారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

ప్రకటన నెం. eT-BR-WAT-06-2023, తేదీ. 12.04.2023

పని పేరు: అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు/బ్రిడ్జ్/వాల్తేరు వారి పరిధిలో 19 నెంబర్లు వంతెనలు (వంతెన నెంబర్లు 3,6, 12, 19, 83, 84, 89, 93, 101, 104, 109, 110, 137, 142, 179 225, 236, 254, 260) యొక్క స్లంగ్ గిర్డర్ క్రింద 30.5M, 16MM మందం ప్లేట్‌తోటి U0-U2 మరియు U8-U10 రెండు ప్యానెల్ ప్రదేశములు వద్ద 8MM మందం టాప్ చోర్డ్ ప్లేట్స్‌ను మార్చుట.

సుమారు పని విలువ: ₹ 2,84,77,904.64, బయానా: ₹ 2,92,400/-. పని పూర్తి చేయు కాలం: 12 (పన్నెండు) నెలలు.

టెండరు ముగింపు తేదీ మరియు సమయము: 04.05.2023న 1330 గంటలు.

ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికీ అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించబడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి. పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.

సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు/సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 10 (పది) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయుటమైనది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (ఇంజనీరింగ్) వాల్తేరు

PR-65/O/23-24


## ఏకలవ్య పాఠశాల పనులు తనిఖీ చేసిన పిఓ



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): మక్కువ మండలం అనసభద్రలో ఏకలవ్య గురుకుల పాఠశాల పనులను పార్వతీపురం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సి.విష్ణు చరణ్ బుధవారం తనిఖీ చేశారు. గురుకుల పాఠశాల భవనాన్ని, డార్మిటరీ, డైనింగ్ హాల్, సిబ్బంది నివాసాల పనులను తనిఖీ చేశారు. నిర్దేశిత సమయంలో పనులు పూర్తి చేయాలని, నాణ్యతలో రాజీపడరాదని ఆయన స్పష్టం చేశారు. వై.ఎస్.వలసలోని ఏకలవ్య పాఠశాల, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో తరగతి గదులు, డార్మిటరీ, కిచెన్ లను పరిశీలించారు.

విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. విద్యార్థి దశలో చదువు పట్ల దృష్టి సారించాలని ఆయన సూచించారు. పరీక్షలకు ఒత్తిడి లేకుండా చదవాలని ఆయన అన్నారు. వేసవి సెలవుల్లో సైతం చదువుపై కొంత దృష్టి పెట్టి మంచి అంశాలను నేర్చుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ అధికారి జె.శాంతీశ్వర రావు, సహాయ ఇంజనీర్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి, వ్యవసాయ రంగ అభివృద్ధికి విశేష కృషి



కాకినాడ, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి నేతృత్వంలో రైతుల సంక్షేమానికి, వ్యవసాయ రంగ అభివృద్ధికి విశేష కృషిచేస్తోందని రాష్ట్ర బీసీ సంక్షేమంబీ సమాచార, పౌర సంబంధాలుబీ సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ పేర్కొన్నారు. కాకినాడ జెడ్పీ కార్యాలయ సమావేశ మందిరంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జెడ్పీ ఛైర్‌పర్సన్ విప్పర్తి వేణుగోపాలరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర బీసీ సంక్షేమంబీ సమాచార, పౌర సంబంధాలుబీ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వేణుగోపాలకృష్ణ,రాష్ట్ర రహదారులు,భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా, పార్లమెంటు సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి, కాకినాడ జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా, డా.బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టరు హెచ్ఎం ధ్యానచంద్, జెడ్పీ ఉపాధ్యక్షులు బుర్రా అనుబాబు,ఎమ్మెల్సీలు తోట త్రిమూర్తులు,చిక్కాల రామచంద్రరావు, ఐ.వెంకటేశ్వరరావు, బి.ఇజ్రాయేలుబీ అనపర్తి, జగ్గంపేట, రాజానగరం, రంపచోడవరం ఎమ్మెల్యేలు డా.సత్తి సూర్యనారాయణ రెడ్డి, జ్యోతుల చంటిబాబు, జక్కంపూడి రాజా, నాగులాపల్లి ధనలక్ష్మి, జెడ్పీ సీఈవో ఎన్‌వీవీ సత్యనారాయణ తదితరులు హాజరయ్యారు. రబీ సీజన్‌కు సంబంధించి ఆర్‌బీకేల ద్వారా ధాన్యం కొనుగోళ్లు, మూడో పంట కింద అపరాలు, పచ్చిరొట్ట సాగు, ఇరిగేషన్‌కు సంబంధించిన భవిష్యత్ కార్యాచరణ, వైద్య,ఆరోగ్య శాఖ పరిధిలో అమలవుతున్న పథకాలు, కార్యక్రమాల అమలు, వేసవిలో తాగునీటి సరఫరా ప్రణాళిక తదితర అజెండా అంశాలపై సమావేశంలో చర్చ జరిగింది. ఆయా శాఖలకు సంబంధించి జెడ్పీటీసీలు తమ ప్రాంత అంశాలను లేవనెత్తగా అధికారులు వివరాలు అందించారు. ఈ అంశాలపై భవిష్యత్ కార్యాచరణను వివరించారు.

ఈ సందర్భంగా మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విత్తు నుంచి విక్రయం వరకు ప్రతి దశలోనూ రైతులకు అండగా ఉంటోందన్నారు. రబీ పంటకు సాగునీటి పరంగా కొంత ఇబ్బంది ఎదురైనా ప్రభుత్వం తక్షణం స్పందించి ఏలేరు నుంచి అదనపు నీటిని తీసుకొని ఎక్కడా సమస్య అనేది లేకుండా చూసినట్లు వివరించారు. దీంతో రెండో పంట సీజను విజయవంతంగా ముగుస్తున్నట్లు తెలిపారు. గతేడాది జూన్ 1కే ఖరీఫ్‌కు నీరు విడుదల చేయడంతో ముందే పంట వేయడం వల్ల తుఫాన్లకు దొరక్కుండా చూడగలిగామని వివరించారు. రబీ వరికి సంబంధించి జరిగిన పంట కోత ప్రయోగాలనుబట్టి చూస్తే మంచి దిగుబడులు నమోదయ్యాయని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని అమలుచేస్తోందని.. దీన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను పూర్తిస్థాయిలో నింపుతున్నట్లు తెలిపారు.ప్రజలకు తాగునీటి పరంగా ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషిచేయాలని సూచించారు. రబీ సీజన్‌కు సంబంధించి రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని లక్ష్యాలకు అనుగుణంగా రైతు భరోసా కేంద్రాల ద్వారా బోండాలు రకం ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయనున్నట్లు స్పష్టం చేశారు. అవసరం మేరకు లక్ష్యాన్ని పెంచేందుకు కృషిచేయనున్నట్లు మంత్రి వేణుగోపాలకృష్ణ సూచించారు.

**విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం: రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా**

రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యమిస్తోందని పేర్కొన్నారు.విప్లవాత్మక వ్యవస్థలతో ప్రజలకు అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఈ పథకాలు, కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా ప్రజాపరిషత్ సమావేశాలు మంచి చర్చకు వేదికలుగా నిలుస్తున్నాయని.. జెడ్పీటీసీలు ఆయా ప్రాంతాల్లోని సమస్యలను సమావేశం దృష్టికి తీసుకొచ్చి పరిష్కారానికి కృషిచేస్తున్నట్లు దాడిశెట్టి రాజా అన్నారు.

**ముఖ్యమంత్రికి ధన్యవాదాలు: జెడ్పీ ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు**

జెడ్పీ ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు మాట్లాడుతూ గతంలో ఎన్నడూలేని విధంగా రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని గౌరవ ముఖ్యమంత్రి చేసిన చరిత్రాత్మక ఆలోచన మేరకు గత ఖరీఫ్ సీజన్‌కు జూన్ 1 నుంచి నీరు ఇవ్వడం జరిగిందని.. నవంబర్‌లో భారీ వర్షాలు, వరదల కారణంగా రైతులకు నష్టం వాటిల్లకుండా చూసేందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.అదే విధంగా ఈ ఏడాది రబీకి సాగునీటి ఎద్దడి లేకుండా సీలేరు నుంచి అదనపు నీటిని తీసుకొని పూర్తి ఆయకట్టుకు నీరు ఇవ్వడం జరిగిందన్నారు. ఇందుకు గౌరవ ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేస్తూ తీర్మానం ప్రవేశపెడుతున్నట్లు తెలపగా.. అందుకు సభ్యులు ఆమోదం తెలిపారు.

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు లేవనెత్తిన అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకోనున్నట్లు కాకినాడ జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా, డా. బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టరు ధ్యానచంద్ హెచ్.ఎం. తెలిపారు. లక్ష్యాల మేరకు ఆర్‌బీకేల ద్వారా మద్దతు ధరకు బోండాలు రకం ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయనున్నట్లు స్పష్టం చేశారు. కాలువల మూసివేత అనంతరం కాలువల అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.కాలువల ద్వారా పూర్తిస్థాయిలో ప్రయోజనాలు లభించేలా చూడనున్నట్లు స్పష్టం చేశారు.వేసవిలో తాగునీటి సరఫరాకు ఇబ్బంది లేకుండా ప్రణాళికాయుతంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.రబీకి సాగునీటి పరంగా ఒత్తిడి ఉన్న ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టిసారించి నిరంతర పర్యవేక్షణతో సమస్య లేకుండా చేశామని.. పూర్తి ఆయకట్టుకు నీరు అందించగలిగామని కాకినాడ జిల్లా కలెక్టరు డా.కృతికా శుక్లా తెలిపారు. జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశంలో గౌరవ సభ్యులు లేవనెత్తిన సమస్యలను పరిశీలించి పరిష్కరించనున్నట్లు వెల్లడించారు.వ్యవసాయ శాఖపై సమీక్ష సందర్భంగా ఆ శాఖ అధికారులు మాట్లాడుతూ రబీ పంట కోతలు పూర్తయిన వెంటనే అపరాలు లేదా పచ్చి రొట్ట సాగుచేసేందుకు మినుములు, పెసర, పిల్లి పెసర, జనుము తదితర విత్తనాలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. భూ సారాన్ని పెంచే పచ్చి రొట్ట వంటి వాటిపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు వెల్లడించారు. సమావేశంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జెడ్పీటీసీలు,వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు,జిల్లా పరిషత్ పరిపాలన అధికారి ఎం.బుజ్జిబాబు తదితరులు హాజరయ్యారు.

## మంత్రి శంకర్ నారాయణ ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం



గాజువాక, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 76వ వార్డు గాంధీ నగర్ లో పరిసర ప్రాంతాలలో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు మంత్రి శంకర్ నారాయణ ఆధ్వర్యంలో వార్డు కన్వీనర్ ఎస్ శ్రీనివాసరావు తో కలిసి జగనన్నే మా భవిష్యత్తు అనే కార్యక్రమాన్ని విస్తృతంగా కార్యక్రమం చేపడుతున్నారు. ఈ సందర్భంగా శంకర్ నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అభివృద్ధితోపాటు ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పేద ప్రజల అభిమానాన్ని పొందుతున్నారని ప్రతి పథకం ప్రజల వద్దకే చేరాలని మంచి ఉద్దేశంతో నేడు జగనన్న 175 నియోజకవర్గాలలో 14 రోజులు పాటు ,నాడు నేడు పాలన వ్యత్యాసాన్ని తెలిపేందుకు "జగనన్నే మా భవిష్యత్తు" అనే వినుత్తన కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని, అప్పటి జన్మభూమి కమిటీ, ఇప్పటి వాలంటీర్ వ్యవస్థ తేడాను ప్రజలకు వివరించగా స్థానిక ప్రజలు జగనన్నకు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. వార్డులో ప్రతి గడపకు వెళ్లి జగనన్న మా భవిష్యత్ జగన్ అన్న మా నమ్మకం కార్యక్రమంలో గృహ సారదులు.వలంటీర్లు , వార్డ్ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పన్ను రిబేటుపై ప్రజల్లో అవగాహన కల్పించండి



కాకినాడ, (విశాఖ సమాచారమ్): ఏప్రిల్ 30లోపు 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి, ఖాళీ స్థలాల పన్ను ఏక మొత్తంగా ఒకేసారి చెల్లించే వారికి 5 శాతం రిబేట్ కల్పిస్తూ ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని నగరపాలక సంస్థ కమిషనర్ డా.మహేష్ కుమార్ రావిరాల ఆదేశించారు.స్మార్ట్ సిటీ కార్యాలయంలో అదనపు కమిషనర్ సిహెచ్. నాగ నరసింహారావు, డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాసుతో కలిసి పన్నుల వసూళ్లు, రిబేటు,నీటి

పన్నులపై వాటర్ వర్క్స్ అధికారులు, ఆర్వోలు,ఆర్ఐ లు,సచివాలయ కార్యదర్శులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన రిబేటు అవకాశాన్ని పన్ను చెల్లింపుదారులందరికీ తెలిసేలా మరింత విస్తృత ప్రచారం చేయాలన్నారు. మరో 10 రోజుల్లో గడువు ముగుస్తున్నందున సంబంధిత ఉద్యోగులంతా ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.పన్ను రిబేట్ ద్వారా గత 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఆస్తి, ఖాళీ స్థలాల పన్ను ద్వారా సుమారు రూ.15 కోట్లు వసూలు అయిందని, ఈ ఏడాది రూ.20 కోట్ల వసూళ్ల లక్ష్యంగా పని చేయాలన్నారు. నీటి పన్నుకు సంబంధించి ప్రస్తుత పాత, బకాయిలు వసూలు చేసేందుకు సచివాలయాల స్థాయిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఆయా సచివాలయాల అడ్మిన్లు, ఎమినిటీ కార్యదర్శులు,ఏఈలు, ట్యాప్ ఇన్స్పెక్టర్లతో ఏర్పాటయ్యే టీంలు నీటి పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సిహెచ్.నాగ నరసింహారావు మాట్లాడుతూ నగర అభివృద్ధికి పన్నుల వసూళ్లే కీలకమన్నారు.గత ఏడాది రిబేట్ ద్వారాను,ఆర్థిక సంవత్సరం మొత్తం మీద పన్నుల వసూళ్లలో కాకినాడ నగరపాలక సంస్థ మెరుగైన ఫలితాలను సాధించింద అన్నారు. ఈఏడాది కూడా అదే రీతిలో ప్రతి ఉద్యోగి లక్ష్య సాధన దిశగా పనిచేసి పన్నుల వసూళ్లను మరింత వేగవంతం చేయాలని కోరారు. సమావేశంలో వాటర్ వర్క్స్ డీఈ ప్రభాకర్,ఆర్ఐ

లు చెక్కా రమణ,నిర్మలా కుమారి తదితరులు పాల్గొన్నారు.

## డిప్లొమా ఇన్ జర్నలిజం కోర్సు దరఖాస్తుల తేది పొడగింపు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సి.రాఘవాచారి ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమి మరియు ఆచార్య నాగార్జున యూనివర్శిటీ సంయుక్తంగా ప్రవేశ పెట్టిన " డిప్లొమా ఇన్ జర్నలిజం" కోర్సులో దరఖాస్తు చేసుకునేందుకు ఏప్రిల్ 25 వ తేది వరకు ప్రెస్ అకాడమి గడువు పెంచింది. తరగతులు మే నెల మొదటి వారంలో ప్రారంభం అవుతాయి. ఈ క్రింద జతచేసిన పీడీఎఫ్ అప్లికేషన్ ఫామ్ లో పూర్తి వివరాలు చదవండి.

కోర్సుకు సంబంధించిన మరిన్ని వివరాలకు 9154104393 మొబైల్ నంబర్ లో (ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు) సంప్రదించండి.

## జేసి ఆనంద్‌కు ఘనంగా వీడ్కోలు



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): జాయింట్ కలెక్టర్ ఆనంద్ మంచి సేవా స్ఫూర్తి కలిగిన వ్యక్తి అని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. బదిలీపై వెళుతున్న జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్‌కు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికారులు, రెవిన్యూ శాఖ అధికారులు, సిబ్బంది ఘనంగా సత్కరించారు. జాయింట్ కలెక్టర్ జిల్లా బృందంలో ఒక ముఖ్య సభ్యుడిగా ఉన్నారని చెప్పారు. జిల్లాలో భూసేకరణ, రీ సర్వే, ధాన్యం సేకరణలో మంచి పనితీరు కనబరిచారని ఆయన చెప్పారు. ధాన్యం సేకరణలో తీసుకున్న చొరవకు రైతుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. జనవరి 20 నాటికి లక్ష్యం మేరకు ధాన్యం కొనుగోలు పూర్తి చేశారని, చెల్లింపులు కూడా పూర్తి అయ్యాయని అన్నారు. మంచి ప్రణాళికతో, సరైన తీరులో పనులు చేస్తారని ఆయన చెప్పారు. మంచి సామర్థ్యం కలిగిన వ్యక్తి అన్నారు. మంచి సూచనలు, సలహాలు ఇచ్చేవారని ఆయన పేర్కొన్నారు. రీ సర్వే పూర్తి చేసి 18 వేలు పత్రాలు పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు.జాయింట్ కలెక్టర్ ఓ. ఆనంద్ మాట్లాడుతూ పార్వతీపురంలో పనిచేయడం సంతోషాన్ని కలిగించిందన్నారు. జిల్లాలో పనిచేయడం గొప్ప అనుభూతిని ఇచ్చిందని అన్నారు. జిల్లాలో మంచి బృందం ఉందని ఆయన ప్రశంసించారు. అందరి నుండి మంచి సహకారం లభించిందన్నారు. పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్ మాట్లాడుతూ జాయింట్ కలెక్టర్ ఆనంద్ మంచి దృక్పథం కలిగిన వ్యక్తి అన్నారు. వేగవంతమైన పనులకు నిలువుటద్దంగా నిలుస్తారని చెప్పారు. పనితనం, చాకచక్యంలో విశిష్ట శైలి కలిగిన వ్యక్తి అన్నారు. జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకట రావు మాట్లాడుతూ జిల్లాలో అభివృద్ధి పనులకు భూ సేకరణ, అప్పగింత పనులను త్వరితగతిన చేపట్టారన్నారు. రీ సర్వే వేగవంతం కావడానికి ఎంతో కృషి చేశారని ఆయన పేర్కొన్నారు. పాలకొండ సబ్ కలెక్టర్ నూరుల్ కమర్ మాట్లాడుతూ పాలనాపరమైన అనేక అంశాలపై జాయింట్ కలెక్టర్ వద్ద నుండి మంచి మార్గదర్శత్వం పొందామని అన్నారు. రెవిన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి.ఆర్.కృష్ణాజి, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం.డి.నాయక్, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి లోచర్ల రమేష్, రెవిన్యూ సంఘం సభ్యులు సూర్యనారాయణ, శ్రీరామ మూర్తి, తహశీల్దార్ శివన్నారాయణ, గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షుడు నాయుడు ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బి. జగన్నాథ రావు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యా అధికారి డి.మంజుల వీణ, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజనీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.రఘురాం, జిల్లా విద్యా శాఖ అధికారి డా.ఎస్.డి.వి.రమణ, జిల్లా సరఫరా అధికారి కె.వి.ఎల్.ఎన్ మూర్తి, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కె.విజయ గౌరి, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా రవాణా అధికారి సి. మల్లిఖార్జున రెడ్డి, జిల్లా ప్రజా రవాణా అధికారి టి.వి.ఎస్.సుధాకర్, క్రీడల చీఫ్ కోచ్ ఎస్. వేంకటేశ్వర రావు, జిల్లా పరిశ్రమల అధికారి పి. సీతారాం, ఆర్.బి.ఎస్.కె ప్రాజెక్టు అధికారి డా. ధవళ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## నా కుటుంబాన్ని రక్షణ కల్పించండి : దస్తగిరి



కడప: ఎంపీ అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్‌రెడ్డి అరెస్టు తర్వాత తనపై కక్ష కట్టారని మాజీ మంత్రి వైఎస్ వివేకా హత్య కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరి తెలిపారు. ఈ మేరకు కడప ఎస్పీ కార్యాలయంలో ఆయన ఫిర్యాదు చేశారు. "పులివెందుల వైకాపా శ్రేణులు, అవినాష్ అనుచరుల నుంచి నాకు ప్రాణహాని ఉంది. నన్ను, నా కుటుంబాన్ని ఏమైనా చేస్తారేమోనని భయంగా ఉంది. సీఎం జగన్, ఎంపీ అవినాష్‌రెడ్డి వల్ల ప్రాణహాని ఉంది. అవినాష్ రెడ్డి అనుచరులు నన్ను అనుసరిస్తున్నారు. వారు నాపై బహిరంగంగానే విమర్శలు చేస్తున్నారు. నాకు, నా కుటుంబానికి తగిన రక్షణ కల్పించాలి" అని ఫిర్యాదులో దస్తగిరి పేర్కొన్నారు.

తాను సునీత వద్ద డబ్బులు తీసుకున్నట్టు అవినాష్‌రెడ్డి పదే పదే ఆరోపిస్తున్నారని దస్తగిరి అన్నారు. అమ్ముడుపోయానని నిరూపిస్తే జైలు శిక్షకు తాను సిద్ధమని.. నిరూపించకుంటే పదవికి రాజీనామా చేసి జైలుకెళ్తారా? అని సవాల్ విసిరారు. వివేకానందరెడ్డి హత్యకేసు విచారణ ఎలా జరుగుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొందన్నారు. దస్తగిరి ఎస్పీ కార్యాలయానికి వచ్చినప్పుడు ఎస్పీ అందుబాటులో లేకపోవడంతో అక్కడున్న సిబ్బందికి వినతిపత్రం ఇచ్చారు. తనకు ప్రాణ హాని ఉందని సీబీఐ ఎస్పీ, కడప ఎస్పీ, రాయలసీమ రేంజ్ డీఐజీకి రిజిస్టర్ పోస్టు ద్వారా వినతులు అందజేస్తానని దస్తగిరి చెప్పారు.

# సగటు వేతనం పెరిగేలా చర్యలు చేపట్టాలి



విజయనగరం: జిల్లా కలెక్టర్ శ్రీమతి నాగలక్ష్మి.ఎస్ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల అమలుపై వాస్తవ పరిస్థితులను తెలుసుకునేందుకు క్షేత్రస్థాయి పర్యటనలకు శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగా కలెక్టర్ బుధవారం జామి మండలంలో విస్తృతంగా పర్యటించి ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై ఆరా తీశారు. తన పర్యటనలో భాగంగా అలమండ, గొడుకొమ్ము, జి.సింగవరం, కుద్దుపాలెం గ్రామాల్లో పర్యటించిన కలెక్టర్ ఉపాధి పనులు జరుగుతున్న తీరును, గ్రామ సచివాలయాల ద్వారా అందుతున్న సేవలను, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఫ్యామిలీ ఫిజిషియన్ విధానాన్ని, గృహనిర్మాణాన్ని, సమగ్ర భూముల రీసర్వేను పాఠశాలల్లో గోరుముద్ద, నాడు -నేడు కార్యక్రమాల అమలును, గ్రామ సచివాలయాల ద్వారా అందుతున్న సేవలను పరిశీలించారు. ఆయా కార్యక్రమాలను మరింత మెరుగ్గా, సమర్ధవంతంగా అమలు చేసేందుకు సంబంధిత శాఖల మండల, గ్రామ స్థాయి అధికారులు, సిబ్బందికి సూచనలు, ఆదేశాలు చేశారు. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తొలుత గొడుకొమ్ము గ్రామంలోని కొత్తచెరువులో జరుగుతున్న ఉపాధి పనులను తనిఖీచేసి వేతనదారులతోను, ఉపాధి సిబ్బందితో మాట్లాడారు. చెరువులో పూడికతీత, గట్టు పటిష్టపరిచే పనిని రూ.10 లక్షల అంచనాతో చేపట్టినట్టు డ్వామా ఏపిడి శారదాదేవి జిల్లా కలెక్టర్‌కు వివరించారు. కలెక్టర్ వేతనదారులతో మాట్లాడి వారికి సగటు వేతనం ఎంత వస్తున్నదీ, ఎన్ని గంటలు పనిలో పాల్గొంటున్నదీ, సక్రమంగా వేతనాలు చెల్లింపులు జరుగుతున్నదీ లేనిదీ తెలుసుకున్నారు. చెల్లింపులు జాప్యం లేకుండా జరుగుతున్నాయని, సగటు వేతనం రూ.240 వస్తోందని వేతనదారులు వివరించారు. కనీసం రూ.250 కి తగ్గకుండా వేతనం వచ్చేలా చర్యలు చేపట్టాలని ఎంపిడిఓ సతీష్‌ను కలెక్టర్ ఆదేశించారు.

ఇదే గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేసి మధ్యాహ్న భోజన పథకాన్ని, టాయిలెట్లను పరిశీలించారు. 4,5 తరగతుల విద్యార్థులతో ముచ్చటించి, పలు ప్రశ్నలు వేసి వారి విద్యా పరిజ్ఞానాన్ని తెలుసుకున్నారు. తరగతిలోని చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపించి ఇతర విద్యార్థులతో సమానంగా వారు పోటీపడేలా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.

అలమండలో గ్రామ సచివాలయాన్ని తనిఖీచేసి ఆధార్ అప్‌డేషన్ కోసం చేపట్టిన చర్యలపై ఆరా తీశారు. సచివాలయం ద్వారా ప్రతిరోజూ సగటున అందిస్తున్న సేవలపై తెలుసుకున్నారు. వ్యవసాయ సహాయకుల ద్వారా అందుతున్న సేవలపై ప్రశ్నించారు. మండలంలో ఆయిల్ పామ్ పంట వేసేందుకు రైతులు అధికంగా శ్రద్ధ చూపుతున్నారని, దీనిపై ఫీజిబిలిటీ రిపోర్టు పంపించామని ఉద్యాన సహాయకురాలు తెలిపారు. వ్యవసాయ సలహా మండలి సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నదీ లేనిదీ కలెక్టర్ తెలుసుకున్నారు

అలమండలో పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో నిర్మిస్తున్న ఇళ్ల కాలనీని కలెక్టర్ పరిశీలించి ఇళ్లనిర్మాణ ప్రగతిపై సంతృప్తి వ్యక్తంచేశారు. మండలంలోని ఇతర గ్రామాల్లోనూ ఇళ్లనిర్మాణం వేగవంతమయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ రెండు నెలల్లోనే ఇళ్ల నిర్మాణానికి అవకాశాలు ఎక్కువగా వుంటాయని, అందువల్ల లబ్దిదారులు ఇళ్లనిర్మాణం చేపట్టేలా చొరవ చూపాలన్నారు. ముఖ్యంగా పునాది దశ దాటిన, పునాదిదశలో వున్న ఇళ్ల నిర్మాణంపై అధికంగా శ్రద్ధ పెట్టాలని చెప్పారు.

కుద్దుపాలెంలో ఫ్యామిలీ ఫిజిషియన్ విధానాన్ని కలెక్టర్ పరిశీలించి గ్రామంలో డయాబెటిక్, బిపి రోగులకు ఎంతమందిని గుర్తించి పరీక్షలు నిర్వహించారనే విషయం వైద్యాధికారిణి కె.వి.ఎస్.పద్మావతిని అడిగి తెలుసుకున్నారు. గర్భిణీలు, బాలింతలకు ఏవిధమైన ఆరోగ్యసేవలు అందిస్తున్నదీ ఆరా తీశారు. పలువురు వృద్ధ మహిళలతో మాట్లాడి వారు ఏవిధంగా వైద్యసేవలు పొందుతున్నదీ తెలుసుకున్నారు. మదుల లభ్యత, వైద్య పరీక్షల నిర్వహణ తదితర అంశాలపై కూడా కలెక్టర్ ఆరా తీశారు.

జి.సింగవరంలో సమగ్ర భూముల రీసర్వే కార్యక్రమాన్ని కలెక్టర్ శ్రీమతి నాగలక్ష్మి పరిశీలించారు. ప్రస్తుతం సర్వే రాళ్లు పాతే కార్యక్రమాన్ని రెండు షిఫ్టుల్లో చేపడుతున్నామని మండల తహశీల్దార్ హేమంత్ కుమార్ వివరించారు. ఈ కార్యక్రమం నిర్వహణలో వున్న సమస్యలను కలెక్టర్ తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు తగిన ఆదేశాలు ఇస్తామని చెప్పారు.

ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట రెవిన్యూ డివిజనల్ అధికారి ఎం.వి.సూర్యకళ, హౌసింగ్ పి.డి. ఎస్.వి.రమణమూర్తి, డి.డి.ఓ. జి.ఎస్.నిర్మలాదేవి, డ్వామా ఏపిడి శారదాదేవి తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ జలకల వ్యవసాయ బోర్లు కు విద్యుత్, మోటార్ సౌకర్యం



రావికమతం, (విశాఖ సమాచారమ్): మండలం లో జలకల వ్యవసాయ బోర్లకు విద్యుత్, మోటార్ సౌకర్యము కల్పించే దిశగా ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తుందని కవగుంట సర్పంచ్ దాసరి సూర్య కుమార్ వరహాలు తెలిపారు. ఈ సందర్భంగా గత ఏడాదిలో వైఎస్ఆర్ జలకల ద్వారా కవగుంట గ్రామంలో ఐదుగురు రైతులకు వ్యవసాయ బోర్లను వేయడం జరిగిందని వాటి వివరాలు బుధవారం సోషల్ ఆడిట్ అధికారి వెంకట్రావు రైతులను అడిగి తెలుసుకున్నారు. అలాగే రిగ్గు వేసిన ప్రదేశానికి వెళ్లి ఎంత లోతు బోర్ వేయడం జరిగింది ,అలాగే కేసింగ్ ఎంత వేశారన్న వివరాలన్నీ సేకరించారన్నారు. ఈ గ్రామంలో ఐదుగురు రైతులకు సంబంధించి బోర్ల కొరకు సుమారు మూడు లక్షల 50 వేల రూపాయలు వరకు ఖర్చు చేయడం జరిగిందని ఆయన తెలిపారు . తదుపరి 10 ఎకరాలు లోపు భూమి కలిగి ఉన్న రైతులందరికీ బోరు రిగ్గింగ్ తోపాటు విద్యుత్తు, మోటారు సదుపాయం కూడా ప్రభుత్వమే కల్పిస్తుందన్నారు. అయితే త్రీఫేస్ లైన్ నుంచి మూడు స్తంభాల వరకు ప్రభుత్వమే ఖర్చు చేస్తుందన్నారు. తదుపరి ఖర్చు రైతు వాటాదనంగా పెట్టుకోవలసి వస్తుందన్నారు. అదేవిధంగా ప్రభుత్వం ఉచితంగా సుమారు 70,000 రూపాయలు విలువగల మోటార్ను అందిస్తుందన్నారు. ఈ విధంగా రైతులకు రైతు పెట్టుబడి నిమిత్తం రైతు భరోసా తో పాటు, రైతులందరికీ ఉచిత వ్యవసాయ బోరులని కల్పించినట్టయితే రైతు ఎంతో ఆనందంగా ఉంటాడని అప్పుడే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని గుర్తించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. కాబట్టి వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలనీ ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఈసీ కామేష్ ,టిఏ లు మోహన్, బైరాగి,రైతులు వరహాలు, దొర, నాగరాజు, నాయుడు బాబు, అప్పారావు, భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛభారత్ గ్రీన్ అంబాసిడర్‌ల సమస్యలు పరిష్కరించాలి



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం మన్యం జిల్లా లో ఉన్న గ్రీన్ అంబాసిడర్ల సమస్యలు ను పరిస్కరించాలని గ్రీన్ అంబాసిడర్స్ జిల్లా అధ్యక్షులు ఏ సురేష్‌అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 9 నుండి 15 నెలల వరకు జీతాలు చెల్లించకపోవడం వల్ల కుటుంబాలతో పాటు పస్తులు ఉంటూ అనేక ఇబ్బందులు పడుతున్నామని ఇంకొక పనికి వెళ్లలేకపోతున్నాం అని ఆవేదన వ్యక్తం చేశారు ఉపాధి పనులకు కూడా రానీయడం లేదని అన్నారు ఆ సంఘం గౌరవ అధ్యక్షులు జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి యమ్మల మన్మధరావు మాట్లాడుతూ గ్రీన్ అంబాసిడర్లు వేకు జామున నాలుగు గంటలకి లేచి గ్రామంలో చెత్త సేకరణ చేస్తూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్నారని అధికారులు నాయకులు వచ్చినప్పుడు బ్లీచింగ్ జల్లుతూ దోమలు మందు పిచికారి చేస్తున్నారని ఈరోజు గ్రామాలు పరిశుభ్రంగా ఉన్నాయంటే కారణం గ్రీన్ అంబాసిడర్స్ అని అటువంటి గ్రీన్ అంబాసిడర్లకు నెలలు తరబడి జీతాలు చెల్లించకపోవడం చాలా బాధాకరమైన విషయమని ప్రభుత్వం జగనన్నే మా నమ్మకం చెబుతుందని అటువంటి నమ్మకాన్ని గ్రీన్ అంబాసిడర్లకు కలిగించడం లేదని దళితులు గిరిజనులు పేదలు వేరే పనులకి పోలేక ఈ పనిని నమ్ముకున్న గ్రీన్ అంబాసిడర్ కి సంవత్సరాలకు జీతాలు పెండింగ్ ఉంచడం పైగా పంచాయతీకి విలీనం చేసిన తర్వాత పంచాయతీ సర్పంచులు సెక్రెటరీ పని భారం పెంచి కాలువలు కూడికలు కూడా తీయించి ఎటువంటి సేఫ్టీ పరికరాలు ఇవ్వకుండా గుర్తింపు కార్డులు లేకుండా రిక్షా మరమ్మత్తులకు డబ్బులు ఇవ్వకుండా నెలలు తరబడి కుటుంబాలతో పస్తులు పెట్టి గ్రీన్ అంబాసిడర్ తో వ్యట్టి చాకిరి చేయించుకోవడం చాలా అన్యాయం కొంతమంది సర్పంచులు నచ్చితే చేయండి లేకపోతే మానేయండి పంచాయతీలో డబ్బులు లేవు చెబుతున్నారని రాజకీయ ఒత్తులు చదువు లేని గ్రీన్ అంబాసిడర్లు భయభ్రాంతులకు గురి చేయడం లాంటివి చేస్తున్నారని గ్రీన్ అంబాసిడర్ సమస్యలు ఇప్పటికైనా పరిష్కారం చేయాలని లేని పక్షంలో నిర్వాధిక పోరాటానికైనా సిద్ధపడతామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి బివి రమణ. అధ్యక్షులు ధావాల రమణారావు. సిఐటియు ఉపాధ్యక్షులు వి ఇందిరా. గ్రీన్ అంబాసిడర్స్ గౌరీ వెంకటి రాము పండు శ్రీనివాసు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో సీఎం జగన్ కి ఘన స్వాగతం పలికిన విశాఖ నగర మేయర్



గాజువాక, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కి విశాఖ విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికిన నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి.

బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కలను నెరవేర్చేందుకు శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం మూలపేట పోర్టుకు భూమి పూజ చేయు నిమిత్తం విచ్చేసిన సందర్భంగా విశాఖ విమానాశ్రయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి నగర మేయర్ ఘన స్వాగతం పలికారు.






# శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న దేవాదాయ శాఖ కమిషనర్



సింహాచలం, (విశాఖ సమాచారమ్): దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్. సత్యనారాయణ తొలిసారిగా స్వామివారిని దర్శించుకున్నారు వీరికి ఆలయ కార్యనిర్వహణాధికారి పూర్ణ కుంభ స్వాగతం పలికి ముందుగా కప్పస్తంభము ఆలింగనము వేదనాథ స్వరాలతో బేడా ప్రదక్షిణ కానించి స్వామివారి అమ్మవారి దర్శనం అనంతరము వేద పండితులచే వేద ఆశీర్వచనము చేసి స్వామివారి శేష వస్త్రాలతో సత్కరించి ఆలయ కార్యనిర్వహణాధికారి స్వామివారి ప్రసాదాలను అందజేశారు 23వ తేదీన జరగబోయే చందనోత్స ఏర్పాట్లను క్షుణంగా పరిశీలించారు సామాన్య భక్తునికి దర్శనము త్వరితగతిన జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లకు సూచించారు. వీరితో డిప్యూటీ కమిషనర్ సుజాత స్టేట్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రెసిడెంట్ రామరాజు ఆలయ సహాయ కార్యాలయం అధికారి వై శ్రీనివాసరావు పర్యవేక్షకులు ఉన్నారు.

# నిస్వార్థ సేవకుడు కేఎన్ఆర్ : అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్



గాజువాక, (విశాఖ సమాచారమ్): గాజువాక హైస్కూల్ రోడ్డు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ 12వ వార్షికోత్సవం సందర్భంగ సంస్థ ప్రతినిధులు బాటా శ్రీను బాస్కర్ ఆద్వర్యంలో పలు రంగాలలో నిస్వార్థ సేవలందిస్తున్న వారిని ఘణంగా సత్కరించి అవార్డు ప్రధానం చేసారు. బుధవారం క్రీడాకారులను కళాకారులను నిరుపేదలను పార్టీలకు అతీతంగా విశేష సేవలందిస్తున్న కర్ణంరెడ్డి నరసింగరావుని ఘణంగా సత్కరించారు. పోలీస్ విభాగంలో గాజువాక సిఐ బాస్కరరావుని,రక్తధానం చేస్తున్న వినోద్ బాలుని,కళాకారుల రంగం నుండి నటులు రవితేజ,సేవారంగం నుండి అప్పలరాజుని,ఆర్మీ నుండి రౌతు.గోవిందుని,జీవీఎంసి నుండి నాగార్జునని తదితరులను సత్కరించారు. అనంతరం పేదలకు చీరలు నిత్యవసర సరకులు పంపిణీ చేసారు. కార్యక్రమంలో నాయకులు గూటూరు శంకరరావు ,కోనా తాతారావు ,పల్లా చినతల్లి ,యువశ్రీ ,బుద్దా శివాజీ , మట్టపల్లి విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Visakhapatnam : Cell : 9346314199, Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921,
Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488